



Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 301 | ఆదివారం 17 మే 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# పొదుపు సరే..
# యుద్ధాన్ని ఆపే ప్రయత్నమేది?

- మోడీ అమెరికాకు దాసోహం అనడం వల్లే ఈ దుస్థితి
- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపడంలో కేంద్రం వైఫల్యం
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై నేరుగా భారాలు
- పరిశ్రమలు మూతపడి ఉపాధి కోల్పోతున్న కార్మికులు : ఇంధన ధరల పెంపు నిరసనలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు
- నిత్యావసర వస్తువుల ధరలు ఇంకా పెరుగుతాయి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ




హైదరాబాద్ - సూర్య వాస్తవం

మోడీ చెబుతున్న పొదుపుమంత్రంతో దేశాభివృద్ధి ఎలా సాధ్యమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం ప్రజలపై నేరుగా పడుతుందనీ, గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ ఇంధన ధరల పెంపు ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపైనా, సామాన్య ప్రజానీకంపైనా తీవ్ర భారాన్ని మోపుతుందని తెలిపారు. ఇప్పటికే ధరలు పెరిగిపోయి అనేక పరిశ్రమలు దెబ్బతిని కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం దేశం తీవ్రమైన దుర్భర పరిస్థితిలో ఉందన్నారు.

ఇరాన్- అమెరికా, ఇజ్రాయిల్ మధ్య యుద్ధం

- మిగతా 2లో..



# చర్లపల్లి జైలుకు
# బండి భగీరథ్

- పోక్సో కేసులో 14 రోజుల పాటు రిమాండ్
- మేడ్చల్ జిల్లా 9వ అదనపు మేజిస్ట్రేటు తీర్పు
- పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సరెండర్?

హైదరాబాద్ - సూర్య వాస్తవం

మైనర్‌పై లైంగికదాడి జరిపినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో బండి సాయి భగీరథ్‌కు 14 రోజుల పాటు రిమాండ్‌ను విధిస్తూ మేడ్చల్ జిల్లా 9వ అదనపు మేజిస్ట్రేటు శనివారం అర్ధరాత్రి ఆదేశాలు జారీ చేశారు. 5 నిమిషాలు మాత్రమే మేజిస్ట్రేటు ఇటు పోలీసులు, అటు బండి భగీరథ్ తరపు న్యాయవాదుల నుంచి వాదనలు విన్న మేజిస్ట్రేటు పై ఆదేశాలు జారీ చేశారు. దీంతో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం హుటాహుటిన రాత్రి 12 గంటల 5 నిమిషాలకు భగీరథ్‌ను చర్లపల్లి జైలుకు తరలించారు. అంతకముందు రాత్రి 9 గంటల నుంచి 11.30 గంటల వరకు పేట్‌బషీర్‌బాద్ పోలీసు స్టేషన్‌లో సిట్ పర్యవేక్షణాధికారి డీసీపీ రితురాజ్ నేతృత్వంలో సాయిభగీరథ్‌ను విచారించారు.

- మిగతా 2లో..



## బ్యాంకాక్‌లో బస్సును ఢీ కొన్న రైలు
- 8మంది మృతి
- 25మందికి గాయాలు

2



## రోడ్డు ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి

2



## 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

2



# 'సర్'పై అపోహలొద్దు

- ఎన్ఆర్‌సీ తెలంగాణకు వర్తించదు
- ఓటర్ మ్యాపింగ్‌కు 2002 సర్ ప్రామాణికం కాదు
- గుర్తింపునకు ఆధార్‌తో సహా 12 కార్డులు చెల్లుబాటు :
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి

హైదరాబాద్- సూర్య వాస్తవం

తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియపై ప్రజలు అపోహ పడొద్దని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

- మిగతా 2లో..

# ఇది వైపరీత్యాల దశాబ్ది

- కోవిడ్..యుద్ధాలు..ఇంధన సంక్షోభం
- నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని వ్యాఖ్యలు



3

# మోడీ అసమర్థ పాలనకు నిదర్శనం

- పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సమర్థనీయం కాదు
- కేంద్రంపై 'ఎక్స్'లో సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్



హైదరాబాద్ - సూర్య వాస్తవం

పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సీఎం ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాల పై వ్యతిరేక ప్రభావం చూపుతుందనీ, నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఆయన 'ఎక్స్'లో పెట్టిన పోస్టు యథాతథంగా... "మోడీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఆత్మ నిర్భర్ భారత్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప, ఫలితాలు తెచ్చిన పాలసీ కాదని తేలిపోయింది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయి. యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించింది. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలింది.

- మిగతా 2లో..

# ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలి

- రాహుల్ గాంధీ డిమాండ్



2

# నేటి నుంచి 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

- పిల్లలే సంపద పేరుతో త్వరలో కొత్త కార్యక్రమం
- వచ్చే ఏడాది మార్చి నాటికి భూ సమస్యలు లేకుండా చేస్తాం
- 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సభలో సీఎం చంద్రబాబు

శ్రీకాకుళం- సూర్య వాస్తవం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమం మొదలుపెట్టి ప్రస్తుతం స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో శనివారం నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. సమాజంలో మార్పుతోనే స్వచ్ఛాంధ్ర

- మిగతా 3లో..




సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# పొదుపు సరే..
# యుద్ధాన్ని ఆపే ప్రయత్నమేది?

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతున్నది కాబట్టి పొదుపు చర్యలు చేపట్టాలని ప్రధాని మోడీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పొదుపు పాటించట్లేదు కాదు కాబట్టి ధరలు పెంచుతామని చెప్పడం ఏంటన్నారు. నేరం ఒకరు చేస్తే, శిక్ష? ప్రజలకు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం ఆపితే ధరలు పెంచాల్సిన అవసరం లేదనీ, కానీ ప్రధాన మంత్రి మోడీ యుద్ధ నివారణ చర్యలు తీసుకోకుండా, అమెరికాకు దాసోహం అయ్యి ట్రంప్‌నకు సాష్టాంగ నమస్కారం చేస్తూ ప్రజలు పెరిగిన ధరలను భరించాలని చెప్పడం గర్హనీయమని అన్నారు. యూరియాను మానేయండి..విదేశీ ప్రయాణాలు ఆపండి...బంగారం కొనకండి.. ఆఫీసులకు వెళ్లకుండా వర్క్‌ఫ్రమ్ హోం చేయండి అనటం సరికాదనీ, అవన్నీ చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ ఏం కావాలని ప్రశ్నించారు. ఉత్పత్తి దెబ్బతిన్న తర్వాత దేశ అభివృద్ధి ఎలా సాధ్యమ వుతుందన్నారు. యుద్ధం చేస్తున్న వారికి మద్దతిచ్చేలా మోడీ విదేశీ పర్యటనలు ఉంటున్నాయని విమర్శిం చారు. హోర్ముజ్‌పై అమెరికా దిగ్బంధనం విరమించుకునేలా కేంద్రం ఒత్తిడి తేవాలని కోరారు. యుద్ధ నివారణకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవాలని సూచించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లా డుతూ..గ్యాస్ ధరలు పెరగడం వల్ల హోటళ్లలో టిఫిన్లు, భోజనం ధరలు పెరిగాయనీ, అనేక హాస్టళ్లు మూత పడ్డాయని తెలిపారు. ఇప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో నిత్యావసర సరుకుల ధరలు పెరిగే ప్రమాదముందని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జ్యోతి, జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, బండారు రవికుమార్, సీనియర్ నేత డీజీ.నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ అసమర్థ పాలనకు నిదర్శనం

(మొదటిపేజీ తరువాయి)

గత పదేండ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోంది. ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరింది. ఈ పరిస్థితుల్లో ఇరాన్ -- ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే. ప్రపంచంలో భారత్ ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోడీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుంది? ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోడీ ప్రభుత్వం "పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం" అని పదే పదే ప్రకటించింది. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే లీటర్‌పై రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోడీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారు. ఇది విశ్వాస ఘాతుకం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాను". అని పేర్కొన్నారు.

# బ్యాంకాక్‌లో బస్సును ఢీ కొన్న రైలు

## - 8మంది మృతి - 25మందికి గాయాలు

బ్యాంకాక్- సూర్య వాస్తవం

థాయిలాండ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.రాజధాని బ్యాంకాక్‌లో బస్సును సరుకు రవాణా చేస్తున్న రైలు ఢీ కొనడంతో 8మంది మరణించారు.మరో25మంది గాయపడ్డారు.బ్యాంకాక్‌లో ఎయిర్‌పోర్ట్ రైల్ లింక్ స్టేషన్‌కు సమీపంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.వెంటనే బస్సును మంటలు చుట్టుముట్టాయని థాయి మీడియా తెలిపింది.కాగా కచ్చితంగా మృతుల సంఖ్యను అధికారికంగా ధృవీకరిం చలేదు.,అలాగే ప్రమాదానికి గల కారణం కూడా తెలియరాలేదు.స్థానిక కాలమానం ప్రకారం 3.40గంటల సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.భద్రతా బారియర్లను దాటుకుని మరీ రైలు పట్టాలపై బస్సు చిక్కుకుపోయి వుండడం కనిపిస్తోంది.ఆగివున్న బస్సును వేగంగా వచ్చిన రైలు ఢీ కొనడమే కాకుండా తనతో పాటు కొంత దూరం లాక్కుని వెళ్ళిపోయింది, దాంతో పాటే మరికొన్ని వాహనాలను కూడా ఈడ్చుకుని వెళ్ళిపోయింది,ఆ వెంటనే బస్సు మంటల్లో చిక్కుకుంది.ఆ వాహనాల్లో చిక్కుకుపోయిన వారిని బయటకు లాగి రక్షించేందుకు అగ్నిమాపక యంత్రాలు,సహాయక సిబ్బంది యత్నించారు.వెంటనే మంటలను కూడా అదుపులోకి తెచ్చారు.గాయపడిన దాదాపు 25మందిని చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి

హైదరాబాద్ - సూర్య వాస్తవం

కాకినాడ జిల్లాలో శనివారం ఉదయం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు వంతెన సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళా కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పనులకు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న వారిని వేగంగా వస్తున్న టిప్పర్ లారీ ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. చీడగ గ్రామానికి చెందిన రోజువారీ కూలీలు ఉపాధి పనుల నిమిత్తం శనివారం ఉదయం బయలుదేరారు. కొవ్వూరు వంతెన వద్ద వారు రోడ్డు దాటుతుండగా, అతివేగంతో వచ్చిన టిప్పర్ లారీ వారిపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో సత్యవతి, కృష్ణవేణి, చిట్టెమ్మ, అన్నవరం అనే నలుగురు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరంతా చీడగ గ్రామానికి చెందినవారే కావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరిని చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

హైదరాబాద్ - సూర్య వాస్తవం

ఈ నెల 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు మూతపడనున్నాయి. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఈ బంద్‌కు పిలుపునిచ్చింది. కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో నకిలీ, ప్రమాదకర మందులు సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ సేవలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ బంద్ కారణంగా 12.40 లక్షలకు పైగా మెడికల్ షాపులు మూతపడనున్నాయి.

# చర్లపల్లి జైలుకు బండి భగీరథ్

(మొదటిపేజీ తరువాయి)

రెండున్నర గంటల పాటు సాగిన ఈ విచారణలో బాధితురాలు ఇచ్చిన మూడు వాంగ్మూలాల ఆధారంగా భగీరథ్‌ను అధికారులు ప్రశ్నించారు. అంతేగాక విచారణకు హాజరుకావడానికి వారం పాటు ఎందుకు సమయం తీసుకు న్నారు మొదలుకొని బాధితురాలు ఇచ్చిన ఆధారాల ఆధారంగా భగీరథ్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. అయితే తాను నిరపరాధిని అని పేర్కొంటు తాను తీసుకొచ్చిన కొన్ని ఆధారాలను సిట్ అధికారులకు భగీరథ్ సమర్పిం చారని తెలిసింది. ముఖ్యంగా బాధితురాలు మైనర్ కాదనీ, ఆమె మేజరేనంటూ కొన్ని ఆధారాలను చూపడంతో పాటు తనపై ఆమె, ఆమె కుటుంబసభ్యులు హనీట్రాప్‌నకు పాల్పడ్డారనీ, అడిగి నంత డబ్బులు ఇవ్వకపో వటంతోనే తనపై దురుద్దేశపూర్వకంగా కేసు పెట్టారని నిందితుడు ఆరోపిం చినట్టు తెలిసింది. మొత్తమ్మీద సుదీర్ఘ విచారణానంతరం రిమాండ్ రిపోర్ట్‌ను తయారు చేసిన సిట్ అధికారులు 11.30 గంటల ప్రాంతంలో మేడ్చల్‌లోని పబ్లిక్ హెల్త్ సెంటర్‌కు వైద్యపరీక్షల నిమిత్తం భగీరథ్‌ను తరలించారు.కట్టుదిట్టమైన భద్రత నడుమ మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి నేతృత్వంలో ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐదు నిమిషాల పాటు పరీక్షలు జరిపిన వైద్యులు తను ఆరోగ్యంగా ఉన్నాడని తేల్చారు. దాంతో 12 గంటల ప్రాంతంలో భగీరథ్‌ను పక్కనే ఉన్న మేజిస్ట్రేట్ నివాసానికి సిట్ అధికారులు తరలించారు.

ఎట్టకేలకు చిక్కిన బండి భగీరథ్ దేశంలోనే సంచలనం సృష్టించిన బండి సాయి భగీరథ్‌పై పోక్సో కేసు శనివారం కీలక మలుపుతిరిగింది. మైనర్ పై లైంగికదాడి కేసులో నిందితుడైన బండి సాయి భగీరథ్‌ను రాత్రి 8.15 గంటల ప్రాంతంలో తెలంగాణ పోలీస్ అకాడమీ వద్ద అరెస్టు చేశామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ ప్రకటించారు. అదే సమయంలో కుటుంబసభ్యుల ,ఇద్దరు న్యాయవాదుల సమక్షంలో సాయి భగీరథ్‌ను పోలీసులకు అప్పగిం చామని తండ్రి బండి సంజయ్ ప్రకటించారు. ఉదయం నుంచి బండి సాయి భగీరథ్ పోక్సో కేసుకు సంబంధించి జరిగిన పరిణామాలను పరిశీలిస్తే..అనేక మలుపులు తిరిగాయి. ఉదయం నుంచి ఈ కేసుకు సంబంధించిన సిట్ అధికారులు డీసీపీ రీతురాజ్ నేతృత్వంలో నిందితుడి కోసం బండి సంజయ్ నివాసంలోనూ అటు కరీంనగర్‌లోని నివాసాలతో పాటు అతని బంధువులు, స్నేహితుల ఇండ్లలోనూ గాలింపు చర్యలు చేపట్టారు. మరో వైపు బండి సాయి భగీరథ్ దేశం దాటివెళ్లిపోకుండా ముందు జాగ్రత చర్యగా లుక్ అవుట్ నోటీసులు కూడా అన్ని ఎయిర్‌పోర్టులకు సిట్ అధికారులు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే బండి భగీరథ్ కూడా పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోనున్నారనే ప్రచారం కూడా సాగింది. ఒక పక్క గాలింపులు మరో పక్క లొంగిపోతాడనే ఊహగానాల మధ్య నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ వద్ద వె ళ్తుండగా బండి భగీరథ్‌ను పోలీసులు రాత్రి 8 గంటలకు అదుపులోకి తీసుకున్నారని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ మీడియాకు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంలోనే భగీరథ్ తండ్రి బండి సంజయ్ సైతం ఒక ప్రకటన చేశారు. తన కుమారుడిని బంధువుల సాయంతో పోలీసులకు అప్పగిం చామని తెలిపారు. ఇన్ని రోజులు అతడ్ని అప్పగించకపోవడానికి కారణం.. అతడికి కోర్టు నుంచి బెయిల్ లభిస్తుందని ఆశించామని అన్నారు. న్యాయ నిపుణులతో సంప్రదించి ఆ దిశగా ప్రయత్నాలు చేసిన కారణంగా ఈ జాప్యం జరిగిందని, 'చివరికి చట్టం ఎవరికైనా చట్టమేనని' అందుకే తన కుమారుడిని పోలీసులకం అప్పగించామని ఆయన తెలిపారు. ఇదిలా ఉంటే..శనివారం రాత్రి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు నిందితుడు భగీరథ్‌ను సిట్ అధికారులు తరలించారు. అక్కడే అతడిని విచారించాక కుత్బుల్లాపూర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించిన తర్వాత మెజిస్ట్రేట్ నివాసంలో భగీరథ్‌ను సిట్ అధికారులు హాజరుపర్చనున్నారు. ఇదిలా ఉంటే శనివారం మూడో సారి కూడా బాధితురాలైన మైనర్ బాలికను మేడ్చల్ మెజిస్ట్రేట్ ముందు సిట్ పోలీసు అధికారులు హాజరుపరిచి ఆమె చేత వాగ్మూలం ఇప్పించారు. అంతకు ముందు ఈ నెల 8వ తేదిన పిర్యాదు చేసినప్పుడు మొదటి సారిగా పేట్‌బషీర్‌బాగ్ పోలీసులు ఆమె నుంచి వాగ్మూలం తీసుకున్నారు. తర్వాత రెండోసారి భరోసా సెంటర్‌లో కూడా అధికారులు బాధితురాలి వాగ్మూలం తీసుకున్నారు.

# 'సర్'పై అపోహలొద్దు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందనీ, దాదాపు 25 ఏళ్లకు మళ్లీ ఈ ప్రక్రియ మళ్లీ జరుగుతోందని తెలిపారు. సర్ ప్రక్రియలో బాగంగా 'జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. 'బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వో) ప్రతి ఇంటిని సందర్శించి రెండు ప్రతుల ఓటరు నమోదు ఫారంలను అందజేస్తారు. బీఎల్‌వో ఇంటిని సందర్శించినప్పుడు ఇల్లు తాళం వేసి ఉంటే, కనీసం మూడు సార్లు సందర్శిస్తారు. ఓటర్లు తమ నమోదు ఫారంలను ఆన్‌లైన్‌లో కూడా డౌన్లోడ్ చేసుకుని పూరించి సమర్పించవచ్చు. ఓటర్లు తమ పేరు లేదా తమ తల్లిదండ్రులు, తాత లేదా అమ్మమ్మ పేర్లు 2002 ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు జాబితాలో ఉన్నట్లయితే వాటి వివరాలను కూడా నమోదు చేయవలసి ఉంటుంది. అయితే అది మ్యాండెటరీ కాదు. ఆధార్ కార్డుతో పాటు 12 గుర్తింపు కార్డులు చెల్లుబాటు అవుతాయి. నిర్దిష్ట సమయంలో నమోదు ఫారం సమర్పించలేని ఓటర్లు, క్లెయిమ్ లు, అభ్యంతరాల కాలంలో నిర్దేశిత ప్రకటన ఫారంతో పాటు ఫారం-6 సమర్పించి పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు' అని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. పూర్తి వివరాలు సమర్పించని ఓటర్ల విషయంలో ఈఆర్‌వో, ఏఈఆర్‌వోలు విచారణ చేస్తారని అన్నారు. విచారణ సమయంలో అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు. అయినా జాబితాపై అభ్యంతరాలుంటే ఎలక్ష?న్ రిటర్నింగ్ అధికారి (ఈఆర్‌వో) తీసుకున్న ఏ నిర్ణయంపైనైనా ప్రజాప్రాతినిధ్య చట్టం-1950 లోని సెక్షన్ 24(ఋ) ప్రకారం జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేయవచ్చన్నారు. మొదటి అప్పీల్ అధికారి నిర్ణయంపై 25 24(ఎ) ప్రకారం రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ష?న్ రూల్స్ 1960లోని రూల్ 27 ప్రకారం ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో)కు రెండో అప్పీల్ చేయవచ్చని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో సర్ హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సీ) తెలంగాణకు వర్తించదని స్పష్టం చేశారు.

**ఆన్‌లైన్‌లో అవకాశం**

సర్ నమోదు ఆన్‌లైన్‌లో voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫాంలు సేకరించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు. ఓటరు జాబితా ముసాయిదాను రాజకీయ పార్టీలకు ఇవ్వడంతో పాటువెబ్‌సైట్‌లోనూ పెడతామన్నారు. జులై 31న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తామని పేర్కొన్నారు. అభ్యంతరాల అనంతరం అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు.

# నీట్ రద్దు.. ఎన్‌టీఏ కార్యాలయం ఎదుట విద్యార్థుల ఆందోళన



హైదరాబాద్ - సూర్య వాస్తవం

ఈనెల 3న నిర్వహించిన నీట్(-యూజీ పరీక్ష రద్దైన విషయం తెలిసిందే. రాజస్థాన్‌లో పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దు చేసి రీ ఎగ్జామ్ నిర్వహిస్తామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. వచ్చే నెల జూన్ 21న రీ ఎగ్జామ్ నిర్వహించను న్నారు. నీట్ పేపర్ లీక్‌జీపై దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు, తల్లిదండ్రులు భగ్గుమంటున్నాయి. మోడీ సర్కార్ నిర్లక్ష్యంతో పదే పదే నీట్ పేపర్ లీక్ అవుతుందని మండిపడుతున్నాయి. తాజాగా ఢిల్లీలో చీూా ఆఫీస్ ఎదుట విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి.ఎన్‌టీఏను రద్దు చేయాలని, విద్యాశాఖ మంత్రిని రాజీనామా చేయాలని చీూఖ× డిమాండ్ చేసింది. మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా నిరసనకారులు నినాదాలు చేశారు. అప్రమత్తమైన పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. వారందర్నీ పోలీస్ వ్యాన్ లోకి ఎక్కించి స్థానిక పీఎస్‌లకు తరలించారు.

# ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలి


## -- రాహుల్ గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

నీట్ పరిక్షా పత్రం లీక్ పై తక్షణమే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఆ పదవి నుంచి తొలగించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. శనివారం దీనిపై సోషల్ మీడియాలో వీడియోను విడుదల చేశారు. నీట్ పరిక్ష లీకేజీకి ఆయనే భాధ్యత వహించాలని స్పష్టం చేశారు. "బిజెపి-ఆర్ఎస్ఎస్ బంధం" భారతదేశ విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని ఆయన విమర్శించారు. 22 లక్షల మంది నీట్ అభ్యర్థుల కష్టం వృథా అయిందన్నారు. "నీట్ పరీక్షకు రెండు రోజుల ముందు, దాని ప్రశ్నపత్రం వాట్సాప్‌లో పంపారని దేశం మొత్తానికి తెలుసు. ధర్మేంద్ర ప్రధాన్ జీ ఈ విషయంతో తనకు సంబంధం లేదని అంటున్నారు. (పార్లమెంటరీ) కమిటీ సిఫార్సులు చేసింది, కానీ ప్రతిపక్ష సభ్యులు కమిటీలో ఉన్నారని, అది పనికిరాదని సాకుతో ఆయన వాటిని చెత్తబుట్టలో పడేశారు" అని రాహుల్ గాంధీ ఒక వీడియో ప్రకటనలో తెలిపారు. "నిజం ఏమిటంటే, మీరు (ప్రభుత్వం) భారతదేశ మూలాన్ని దెబ్బతీశారు. ఇది ఆర్ఎస్ఎస్,బిజెపి, వారి వ్యక్తుల బంధం, వీరు విశ్వవిద్యాలయాలు, వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్‌లుగా డబ్బు సంపాదించడానికి నియమించారు" అని రాహుల్ ఘాటుగా విమర్శించారు. ఈ దేశంలో 80 సార్లు పరీక్షా పత్రాలు లీక్ అయ్యాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని ఆయన అన్నారు. "ప్రధాని తక్షణమే ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని, దీనికి బాధ్యులైన వారిని జైలులో పెట్టాలని ఆదేశించాలి" అని రాహుల్ గాంధీ అన్నారు.

# కేంద్ర మంత్రి 'బండి' ఇంట్లో పోలీసుల తనిఖీలు

## - కరీంనగర్‌కు వచ్చిన ప్రత్యేక పోలీసు బృందం



కరీంనగర్ - సూర్య వాస్తవం

బండి సంజయ్ కుమార్ నివాసంలో శనివారం పోలీసులు ముమ్మర తనిఖీలు చేశారు. బండి సంజరు కుమారుడు బండి భగీరథ్ ఆచూకీ కోసం కరీంనగర్ టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సృజన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రత్యేక పోలీసు బృందం ఈ సోదాలు నిర్వహించింది. కొన్ని రోజులుగా బండి భగీరథ్ బాహ్య ప్రపంచానికి అందుబాటులో లేకపోవడం, ఆయన ఎక్కడున్నారనే దానిపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో పోలీసులు ఈ చర్యకు ఉపక్రమించారు. భగీరథ్ ప్రస్తుత లొకేషన్, ఆచూకీకి సంబంధించిన కీలక ఆధారాలను సేకరించడమే లక్ష్యంగా పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు. శనివారం బండి సంజరు నివాసానికి చేరుకున్న పోలీసులు ఇల్లంతా చూశారు. ఇంట్లోని సభ్యులను అడిగి కొన్ని వివరాలు సేకరించినట్టు సమాచారం. ఈ తనిఖీల నేపథ్యంలో బండి సంజరు నివాసం వద్ద కాసేపు ఉత్కంఠ వాతావరణం నెలకొంది. అసలు భగీరథ్ అందుబాటులో లేకపోవడానికి గల కారణాలు ఏంటి? అనే చర్చ రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. ఈ సోదాలపై బండి సంజరు కార్యాలయం గానీ, బీజేపీ శ్రేణులుగానీ ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది.

# సంపాదకీయం




## డాలర్ స్థానంలో బ్రిక్స్ ...

ప్రపంచ రాజకీయాల్లో ఇప్పుడు కొత్త రకమైన 'క్యూ' కనిపిస్తోంది. ఒకప్పుడు అమెరికా డాలర్ కనిపిస్తే చాలు జోహార్లు అర్పించిన దేశాలన్నీ, ఇప్పుడు 'మాకు ఈ డాలర్ వద్దు.. బ్రిక్స్ దోస్తీ ముద్దు' అంటూ ఆ దేశాల కూటమి ముందు క్యూ కడుతున్నాయి. ఐఎంఎఫ్ తాజాగా విడుదల చేసిన ఏప్రిల్, 2026 గణాంకాలను చూస్తుంటే, ఇది కేవలం ఒక కూటమిలా కాకుండా.. అమెరికా, యూరప్ దేశాలకు నిద్రలేకుండా చేసే ఒక 'ప్రత్యామ్నాయ ప్రపంచం'లా కనిపిస్తోంది. చైనా భారీ జీడీపీ నుంచి మొదలుకొని, పాలస్తీనా వంటి చిన్న దేశాల వరకు అందరూ ఈ క్లబ్‌లో మెంబర్‌షిప్ కోసం తహతహలాడుతుండటం చూస్తుంటే.. భవిష్యత్తులో వైట్ హౌస్ కంటే 'బ్రిక్స్' ఆఫీసు ముందే రద్దీ ఎక్కువగా ఉండేలా కనిపిస్తోంది.బ్రిక్స్ సభ్య దేశాల జీడీపీ లెక్కలు చూస్తుంటే, చైనా ఏకంగా వి20.85 ట్రిలియన్లతో అందనంత ఎత్తులో కూర్చుంది. దానికి పోటీగా భారతదేశం కూడా వి4.15 ట్రిలియన్లతో తన సత్తా చాటుతోంది. ఈ రెండు దేశాలు కలిస్తేనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సగానికి పైగా వాటా ఉండేలా ఉంది. బ్రెజిల్, రష్యా కూడా చెరో రెండున్నర ట్రిలియన్లతో తమ ఉనికిని చాటుకుంటున్నాయి. ఇక్కడ ఒక వింత ఉంది.. ఒకవైపు రష్యాపై ఇన్ని ఆంక్షలు ఉన్నా, దాని జీడీపీ మాత్రం నిలకడగా ఉండటం పాశ్చాత్య దేశాలకు మింగుడుపడని నిజం. సంక్షేమ పథకాలు, అప్పులతో కుస్తీ పడుతున్న దక్షిణాఫ్రికా, ఈజిప్ట్ వంటి దేశాలు కూడా ఈ భారీ ఇంజన్ల అండ చూసుకునే ధైర్యంగా అడుగులు వేస్తున్నాయి.ఈ జాబితాలో ఇండోనేషియా (వి1.54 ట్రిలియన్) వంటి బలమైన ఆర్థిక వ్యవస్థలు పూర్తి సభ్యులుగా మారుతుంటే, పాకిస్థాన్ (వి410 బిలియన్), శ్రీలంక (వి98 బిలియన్) వంటి దేశాలు మాత్రం దరఖాస్తు పట్టుకొని దీనంగా ఎదురుచూస్తున్నాయి. పాకిస్థాన్ పరిస్థితి చూస్తుంటే.. 'సభ్యత్వం ఇస్తే ఇయ్యండి కానీ, ముందు ఏవైనా లోన్లు ఉంటే చూడండి' అని అడిగేలా ఉంది. అప్పుల ఊబిలో ఉన్న దేశాలన్నీ బ్రిక్స్‌ను ఒక 'ఏటీఎం'లా చూస్తుంటే, అసలు సభ్య దేశాలు మాత్రం దీన్ని ఒక 'పొలిటికల్ వెపన్' (రాజకీయ ఆయుధం)లా వాడుకోవాలని ప్లాన్ చేస్తున్నాయి. ఇక సౌదీ అరేబియా లాంటి ధనిక దేశాలు కూడా చేరితే, బ్రిక్స్ దగ్గర ఆయిల్ కు, డబ్బుకు అస్సలు కొదవ ఉండదు. నైజీరియా నుంచి వియత్నాం వరకు దాదాపు 10 దేశాలు భాగస్వామ్య హోదాలో ఉంటూ లోపలికి రావడానికి గేట్ల దగ్గర వేచి చూస్తున్నాయి. వియత్నాం (వి527 బిలియన్), మలేషియా (వి516 బిలియన్) వంటి ఆగ్నేయాసియా పులులు ఈ కూటమిలో చేరితే, ఇక ఆసియా ఖండం మొత్తం బ్రిక్స్ గుప్పిట్లోకి వెళ్లడం ఖాయం. ఒకప్పుడు అభివృద్ధి చెందిన దేశాల జీ-7 (ఉ7) గ్రూపును చూసి భయపడిన ప్రపంచం, ఇప్పుడు బ్రిక్స్ ప్లస్ (బ్రిక్స్+) వైపు ఆశగా చూస్తోంది. ఈ కూటమిలో డేటా లేని క్యూబా, సిరియా వంటి దేశాలు కూడా ఉన్నాయంటే, ఇక్కడ ఆర్థిక స్థితి కంటే 'అమెరికా వ్యతిరేకత' అనే గూడు పుఠాణీనే ఎక్కువగా పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది. చిన్న దేశాల 'పెద్ద' కలలు కేవలం వి3.49 బిలియన్ల జీడీపీ ఉన్న సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ నుంచి, అంతర్యుద్ధాలతో అల్లాడుతున్న ఆఫ్ఘనిస్తాన్ వరకు అందరూ ఈ జాబితాలో ఉన్నారు. వీరందరికీ బ్రిక్స్ లో చేరడం అంటే ఏదో మంత్రదండం దొరికినట్లే అన్నంత ఆశ ఉంది. చైనా ఇచ్చే పెట్టుబడులు, భారత్ ఇచ్చే సాంకేతికత తమ దేశాలను మార్చేస్తాయని వారు నమ్ముతున్నారు. అయితే, ఇంత మంది ఒకే గూటి కింద చేరితే.. ఒకరి అభిప్రాయాలు ఒకరికి నచ్చుతాయా? లేక ఇది కేవలం ఫోటో షూట్లకే పరిమితం అవుతుందా? అన్నది భవిష్యత్తు తేల్చాలి. మొత్తానికి, బ్రిక్స్ విస్తరణ చూస్తుంటే.. 'డబ్బు ఉన్నవాడు, అప్పు ఉన్నవాడు, యుద్ధం చేస్తున్నవాడు.. అందరూ కలిశారు. ఇక డాలర్ గారే జాగ్రత్తగా ఉండాలి' అనిపిస్తోంది. ఐఎంఎఫ్ రిపోర్ట్ ప్రకారం ఈ కూటమి ఇలాగే పెరిగితే, ఇక ప్రపంచం ఢిల్లీ-బీజింగ్ చుట్టూ తిరగడం ఖాయం!

## నీట్ లీక్ ఎఫెక్ట్... అన్నీ పరీక్షలపై ప్రభావం

హైదరాబాద్ - సూర్య వాస్తవం




నీట్ కౌన్సెలింగ్ తర్వాతే పలు ఇతర కోర్సుల ప్రవేశాలు జరపాల్సి ఉండటంతో యేటా విద్యా సంవత్సరం గాడి తప్పుతోంది. ఈ క్రమంలో ఈఏపీసెట్ ఫలితాలు మే నెలలోనే వెలువడినా ఆయా కోర్సుల్లో ప్రవేశాలకు అక్టోబరు వరకు వేచి చూడాల్సి వస్తోంది. అన్ని పరీక్షలు సకాలంలో పూర్తయితేనే ఈఏపీసెట్ పరిస్థితి ఇలా ఉంది. ఇక ఈ ఏడాది నీట్ పరీక్ష రద్దు అవడంతో పలు ప్రవేశాల ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.గత ఏడాది మే 4న నీట్ నిర్వహించగా.. జూన్ 14న ఫలితాలు వచ్చాయి. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఆయా నీట్ ర్యాంకు ఆధారంగా రాష్ట్ర ర్యాంకు కేటాయిస్తారు. ఆ తర్వాత కౌన్సెలింగ్ మొదలవుతుంది. రాష్ట్ర నీట్ కౌన్సెలింగ్ రెండు, మూడు దఫాలు పూర్తయిన తర్వాత ఈఏపీసెట్ అగ్రికల్చర్ విభాగం ప్రవేశాలు మొదలుపెడుతుంది. కాళోజీ హెల్త్ వర్సిటీల ఆధ్వర్యంలో తొలుత నీట్ కౌన్సెలింగ్ ఆ తర్వాత వెటర్నరీ, అగ్రికల్చర్, హార్టికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలు జరుపుతారు. చివరగా బీఫార్మసీ, ఫార్మా-డి కౌన్సెలింగ్ మొదలవుతుంది. గత ఏడాది నీట్ సవ్యంగా జరిగితేనే ఫార్మా కౌన్సెలింగ్ అక్టోబరు 5న మొదలైంది. చివరి విడత కౌన్సెలింగ్ అక్టోబరు 23తో పూర్తయింది. ఈ సారి నీట్ రద్దు కావడంతో ఈ ప్రవేశాలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఇక బీ ఫార్మసీ, ఫార్మా-డి కోర్సులకైతే నవంబరు వరకు ప్రవేశాలకు ఎదురు చూడాల్సిందే.ఈ కౌన్సెలింగ్‌లు అన్నీ ఒక దానిపై ఒకటి ఆధారపడి ఉండటంతోనే ఈ జాప్యం నెలకొంటుంది. ఒక కోర్సులో చేరిన తర్వాత డిమాండ్ ఉన్న మరో కోర్సులో సీటు వస్తే.. తొలుత సీటు పొందిన కాలేజీలు ఫీజు, సర్టిఫికెట్లు తిరిగి ఇవ్వడం లేదు. దీంతో ఆ ఫీజును వదులు కోవడమో.. మెరుగైన సీటు కోల్పోవడమో జరుగుతుంది. అందుకే విద్యాశాఖ అధికారులు సైతం ఒక కౌన్సెలింగ్ పూర్తయిన తర్వాత మరొకటి నిర్వహిస్తూన్నారు. ఈసారి మళ్లీ నీట్ నిర్వహించి, ఫలితాలు వెల్లడించడానికి కనీసం 2 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఆ ప్రకారంగా చూస్తే ప్రవేశాల కౌన్సెలింగ్‌లు మరింత ఆలస్యమవుతాయి. ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటే తప్ప కొత్త విద్యాసంవత్సరం కొలిక్కిరాదని నిపుణులు భావిస్తున్నారు.

# నేటి నుంచి 'ఆపరేషన్ క్లీన్ స్వీప్

(మొదటిపేజీ తరువాయి)

సాకారమవు తుందన్నారు. రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలనే సంకల్పం తోనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టామని తెలిపారు. చెత్త ప్రాసెసింగ్ కోసం రూ.603 కోట్లతో 107 ఇంటిగ్రేటెడ్ ప్లాంట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. నెట్ జీరో క్యాంపస్ లో భాగంగా హాస్టళ్ల నుంచి వ్యర్థాలు లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నెలా 10, 20 తేదీల్లో ఇ-వ్యర్థాలు సేకరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా గ్రీన్ షాపులను ప్రారంభిస్తున్నామని, ప్రజలే అక్కడికి వెళ్లి ప్లాస్టిక్, ఐరన్ వంటి వ్యర్థాలను ఇచ్చి వస్తువులు పొందవచ్చన్నారు. నెల్లూరు, అనకాపల్లి, చిత్తూరులో సర్క్యులర్ ఎకానమీ పార్కులు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 50 ప్లాస్టిక్ వ్యర్థ యూనిట్లు వస్తుండగా, మరో 210 యూనిట్లు జూన్‌కి అందుబాటులోకి తెస్తామన్నారు.

### రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు వారాల పాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

స్వచ్ఛాంధ్ర కోసం రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు వారాల పాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని చేపడుతున్నామని చంద్రబాబు వెల్లడించారు. అందులో ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ నెల 17 నుంచి 23వ తేదీ వరకు రహదారులపై పసుపు బోర్డర్లను సూచిస్తూ రంగులు వేసే కార్యక్రమం, 23 నుంచి 30వ తేదీ వరకు కాలువల క్లీనింగ్ ఉంటుందని తెలిపారు. జూన్ ఒకటి నుంచి తొమ్మిదో తేదీ వరకు చెత్త క్లీనింగ్, పదో తేదీ నుంచి 20 వరకు పబ్లిక్ కమ్యూనిటీ టాయిలెట్లను శుభ్రం చేసే పనిచేయాలన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మన తలసరి ఆదాయం రూ.మూడు లక్షలని, దీన్ని రాబోయే 22 ఏళ్లలో రూ.54 లక్షలు చేయాలనే దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గతంలో పి-3 విధానంతో కొంత ఆర్థిక అసమానతలు తలెత్తాయని, ఇప్పుడు పి-4 విధానం తీసుకొచ్చి పేదలను ఆదుకునే పనిచేస్తున్నామని తెలిపారు.

### రాష్ట్రంలో జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది

రాష్ట్రంలో జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోందని చంద్రబాబు అన్నారు. జనాభా తగ్గుదలతో కొన్ని దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు దెబ్బతిన్నాయని తెలిపారు. జనాభా తగ్గుదల రేటును అరికట్టేందుకు ప్రత్యేకంగా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామన్నారు. పిల్లలే సంపద పేరుతో త్వరలో కొత్త కార్యక్రమం చేపడతామని ప్రకటించారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ ద్వారా జనాభాను దేశానికి సంపదగా మార్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మూడో సంతానానికి రూ.30 వేలు, నాలుగో సంతానానికి రూ.40 వేలు ప్రోత్సాహకంగా అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. తల్లికి వందనం కింద రూ.15 వేలు ఆర్థికసాయం చేస్తున్నామని, రాబోయే రోజుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటే ఆ మొత్తాన్ని పెంచే అవకాశాన్ని పరిశీలిస్తామన్నారు.

### రీ సర్వే ద్వారా భూముల రికార్డుల ప్రక్షాళన

గత వైసిపి ప్రభుత్వం తనకు గిట్టని వారి భూములను 22-ఎలో పెట్టేసిందని చంద్రబాబు ఆరోపించారు. రాష్ట్రంలో రీ సర్వే ద్వారా భూముల రికార్డులు ప్రక్షాళన చేస్తున్నామని, ఎవరూ ట్యాంపరింగ్ చేసే అవకాశం లేకుండా ఆధునిక టెక్నాలజీని వినియోగించి పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి అందిస్తున్నామని తెలిపారు. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో ఎక్కడా భూ తగాదాలు లేకుండా చూసే బాధ్యత తీసుకుంటామన్నారు.

### అధికారం అంటే... విధ్వంసం కాదు

అధికారం అంటే... విధ్వంసం కాదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందంటూ పరోక్షంగా వైసిపిని విమర్శించారు. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టబడులకు ఒప్పందాలు కుదిరాయని, తద్వారా 24 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. వైసిపితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో వర్క్ ఫ్రం హోం ద్వారా పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. బంగారం కొనుగోలు, వంట నూనెల వాడకం తగ్గించాలని సూచించారు.

### పంచాయతీ అధికారులకు అభినందన

అత్యుత్తమ విధానాలను అనుసరించడం ద్వారా రాష్ట్రంలోని పంచాయతీలకు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయని చంద్రబాబు తెలిపారు. పంచాయతీలు అత్యుత్తమ పనితీరు కనబర్చడం ప్రభుత్వం చేస్తోన్న కృషికి దక్కిన ఫలితంగా భావిస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా అనకాపల్లి డిపిఒ సందీప్, పలువురు పంచాయతీ అధికారులు, గ్రీన్ అంబాసిడర్లు, స్వచ్ఛ రథం డ్రైవర్లకు శాలువా కప్పి సత్కరించి, జ్ఞాపికలను అందించారు. ప్రజా వేదిక వద్ద పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన అభయం హెల్మెట్ బ్యాంకును ప్రారంభించి, హెల్మెట్ ధరించి అక్కడే ఉన్న బుల్లెట్ వాహనాన్ని ఎక్కారు. అనంతరం నరసన్నపేటలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

# ఇది వైపరీత్యాల దశాబ్ది



- కోవిడ్..యుద్ధాలు..ఇంధన సంక్షోభం
- నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని వ్యాఖ్యలు

ద హేగ్ - సూర్య వాస్తవం

ప్రపంచం ప్రస్తుతం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులతో శనివారం నిర్వహించిన సమావేశంలో భారత పురోగతి, ప్రపంచ సవాళ్లు, భారత్-నెదర్లాండ్స్ సంబంధాలు తదితర అంశాలపై ప్రసంగించారు. ఈ దశాబ్ది ఆరంభంలోనే కరోనా మహమ్మారి వచ్చిందని, ఆ తర్వాత యుద్ధాలు ప్రారంభమయ్యాయని, ఇప్పుడు ఇంధన సంక్షోభం ప్రపంచాన్ని వేధిస్తోందని తెలిపారు. ఈ దశకం ప్రపంచానికి వైపరీత్యాల (డిజాస్టర్ల) దశాబ్దిగా మారుతోందని ఆయన వ్యాఖ్యానించారు. పరిస్థితులు త్వరగా మారకపోతే గత ఎన్నో దశాబ్దాల అభివృద్ధి ఫలితాలు చెదిరిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ జనాభాలో అనేక మంది పేదరికంలోకి జారిపడే పరిస్థితి రావచ్చన్నారు. ఇక్కడి ప్రవాస భారతీయుల ఉత్సాహం చూస్తుంటే తాను భారత్‌లోని ఏదో పండుగలో పాల్గొన్నట్లుగా అనిపించిందని ప్రధాని వ్యాఖ్యానించారు.

నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా అక్కడి భారతీయుల కృషి, ప్రతిభ గురించి ఎంతో ప్రశంసిస్తారని చెప్పారు. ది హేగ్ నగరం భారత్- నెదర్లాండ్స్ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందని పేర్కొన్నారు. తరాలు మారినా, దేశాలు మారినా భారతీయ కుటుంబ విలువలు, సంస్కృతి మారలేదని కొనియాడారు. డచ్ భాషను స్వీకరించినా తమ మూల భాషలను, సంప్రదాయాలను ప్రవాస భారతీయులు వదల్లేదని అభినందించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో ప్రపంచ దేశాలు రెసిలియెంట్ సప్లై చైన్?పై దృష్టి పెడుతున్నాయని ప్రధాని తెలిపారు. భారత్, నెదర్లాండ్స్ కలిసి విశ్వసనీయమైన, పారదర్శకమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన సరఫరా వ్యవస్థను రూపొందించేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రస్తుతం దేశంలో నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని చెప్పారు. ఒకప్పుడు కేవలం నాలుగు యూనికార్న్ కంపెనీలు మాత్రమే ఉండగా ఇప్పుడు 100కు పైగా ఉన్నాయని వెల్లడించారు. సెమీకండక్టర్ రంగంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధాని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష్ఠ పెరుగుతోందని ప్రధాని మోదీ చెప్పారు. ఎఐ సమ్మిట్, జి20 సమావేశాలను భారత్ విజయవంతంగా నిర్వహించగలిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారని వెల్లడించారు. ఇయు దేశాల మొత్తం జనాభాను కలిపినా 64 కోట్ల మంది ఉండరంటూ భారత ప్రజాస్వామ్య విస్తృతిని తెలిపారు. ప్రపంచానికి ప్రజాస్వామ్యానికి భారత్ మాతృదేశమని పేర్కొన్నారు.

### రాజు విలియం అలెక్జాండర్‌తో భేటీ

నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా శనివారం నాడు ఇక్కడి రాయల్ ప్యాలెస్‌లో రాజు విలియం -- అలెగ్జాండర్, రాణి మెక్సిమాతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. భారత్ -- నెదర్లాండ్స్ మధ్య సాంకేతికత, ఆవిష్కరణ, సుస్థిరాభివృద్ధి, వాణిజ్య, జలవనరుల వంటి రంగాల్లో స్నేహబంధం మరింత బలోపేతానికి తమ భేటీ ఉపయోగపడిందని మోడీ చెప్పారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఆయన పోస్టు చేశారు. ప్రయోజనాల పరస్పర పంపిణీ, విశ్వ అవసరాలకు తగినవిధంగా భవిష్యత్ నిర్మాణంలో పరస్పర విశ్వాసం ఆధారంగా భారత్ -- నెదర్లాండ్స్ అనుసంధానమైవున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చోళుల కాలం నాటి తామ్ర వస్తువులను నెదర్లాండ్స్ ..భారత్‌కు అప్పగించింది.

# కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి

- కూటమి పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్న జగన్
- రాష్ట్రం అభివృద్ధి చెంది ఉంటే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ప్రశ్న
- ఆదాయం తగ్గిపోవడాన్ని ప్రభుత్వం సంపద సృష్టి అని ఎలా పిలుస్తుంది



అమరావతి - సూర్య వాస్తవం

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. పాలనలో కేవలం అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.75 శాతంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారని, ఒకవేళ అదే నిజమైతే ప్రభుత్వ ఆదాయ వృద్ధి రేటు ఎందుకు 3.22 శాతానికి పడిపోయిందని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రం నిజంగానే అభివృద్ధి చెందితే, దానికి అనుగుణంగా ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ఆయన నిలదీశారు. వైసీపీ పాలనలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ద్వారా రాష్ట్రానికి రూ. 85,922.23 కోట్ల ఆదాయం వచ్చిందని జగన్ గుర్తుచేశారు. గడిచిన రెండేళ్లలో సాధారణంగా ఉండాల్సిన 8 శాతం వృద్ధి రేటును పరిగణనలోకి తీసుకున్నా, 2025-26 నాటికి ఈ పన్నుల ఆదాయం రూ. 1,00,219.69 కోట్లకు చేరాల్సి ఉందన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో వాస్తవంగా వచ్చింది కేవలం రూ. 86,552.68 కోట్లు మాత్రమేనని చెప్పారు. ఈ లెక్కల ప్రకారం అంచనాల కంటే దాదాపు రూ. 13,667 కోట్ల మేర రాష్ట్ర ఆదాయం తగ్గిపోవడాన్ని చంద్రబాబు ప్రభుత్వం 'సంపద సృష్టి' అని ఎలా పిలుస్తుందని జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.

## భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్క రించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచా మృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలి




**పులివెందుల - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతి నెల మూడవ శనివారము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రోగ్రాం లో భాగంగా పులివెందుల పురపాలక సంఘము నందు కమిషనర్ సి ముని కుమార్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత రాష్ట్రము పై స్థానిక కూరగాయల మార్కెట్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది ఇందులో భాగంగా కూరగాయల మార్కెట్ నందు దుకాణదారులకు, ప్రజలకు ప్లాస్టిక్ ను వాడటం వల్ల మన ఆరోగ్యానికి మరియు పర్యావరణానికి కలుగు ముప్పును విశదీకరించారు .ప్రజలందరూ ఇంటి నుంచి బజారుకు వెళ్ళినప్పుడు ఒక గుడ్డ సంచిని తీసుకొని పోవాలని సూచించారు. తద్వారా ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా తీసుకొని నిషేధించవచ్చని తెలిపారు అలాగే ప్లాస్టిక్ ను వినియోగించే దుకాణదారులకు జరిమానా విధించి వారి వ్యాపార లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు ఈ అవగాహన కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అజయ్ సచివాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది, దుకాణదారులు ప్రజలు పాల్గొన్నారు.

## పి.హెచ్.సిలో జాతీయ డెంగ్యూ దినోత్సవం

**- జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మౌనద్దీన్**



**తొండూరు - సూర్య వాస్తవం :** తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మౌనద్దీన్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎడిస్ ఈజిప్టి దోమల వల్ల వచ్చే డెంగ్యూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

దోమల వృద్ధిని అరికట్టడానికి ప్రతి శుక్రవారం ఇళ్లలోని నీటి పాత్రలను శుభ్రం చేసుకునే 'ఫ్రైడే-డ్రై డే' పాటించాలని పిలుపునిచ్చారు. సొంత వైద్యం వద్దు - వైద్యాధికారి డాక్టర్:గవాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ...డెంగ్యూ వల్ల ప్లేట్‌లెట్స్ పడిపోయే ప్రమాదం ఉన్నందున ప్రజలు సొంత వైద్యం చేసుకోకూడదని వైద్యాధికారి హెచ్చరించారు. తీవ్ర జ్వరం, కీళ్ల నొప్పులు, కళ్ల వెనుక నొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే పిహెచ్‌సిని సంప్రదించాలన్నారు. తొండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు, మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ: గ్రామాల్లో నిల్వ నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయడం, గంబూసియా చేపలు వదలడం, ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే వంటి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించాలని, జ్వరాల కేసులు ఉంటే వెంటనే నివేదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నరేష్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య, సి హెచ్ ఓ. విజయ, యం ఎల్ హెచ్ పి/ సి హెచ్ ఓ లు శిరీష, సోమేశ్వరీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు

**- జిల్లా అధికార ప్రతినిధిగా సర్వోత్తమ్ రెడ్డి నియామకం**




**పులివెందుల - సూర్య వాస్తవం :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా సర్వరోత్తం రెడ్డిని పార్టీ నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వాళ్ళకి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైఎస్ కుటుంబ సభ్యులకు ఆత్మీయంగా ఉంటూ పులివెందుల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా కూడా పనిచేయడం జరిగిందన్నారు నేను పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాపై నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధిగా నన్ను నియమించినందుకు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ వైఎస్ భాస్కర్ రెడ్డి తొండూరు మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వైఎస్ మధు రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

### నాలుగు రోజులుగా

# టీవీ ప్రసారాలు నిలిపివేసిన ఏపీ ఫైబర్ నెట్

- ఆపరేటర్ల అయోమయం
- చోద్యం చూస్తున్న ప్రభుత్వం
- డా. యం. సురేష్ బాబు, అధ్యక్షుడు, నిర్వాసితుల సంక్షేమ సంఘం.




బయటకు వెల్దామంటే ఎర్రటి ఎండ 45 డిగ్రీలు పైబడి ఉంది. దీనికి తోడు పెట్రోల్ డీజిల్ బాదుడు. షేర్ ఆటో ఎక్కుదామంటే కిలోమీటర్ కు ఇరవై రూపాయలు అమాంతం పెంచేశారు. ఆర్టీసీ బస్సుల్లో సంచరించే మగవారి సంఖ్య రోజు రోజుకు తక్కువ వు తున్నది. అసలే వేసవి పిల్లలకు సెలవలు మోడీ పొదుపు పెను ముప్పుగా మారనుంది. తక్కువ నూనె తిండ్లు, రుచిలేని వంటలు, దుబారా ఖర్చులు తగ్గిం చు కోవడం దీనికి తోడు మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు ప్రభుత్వ ఆధీనంలో నడు స్తున్న ఫైబర్ నెట్ సేవలు పూర్తిగా నిలిచి పోయాయి. ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ ఉన్నత అధికారులకు కేబుల్ టీవీ ఆపరేటర్లుగా గత నాలుగు రోజులుగా సమస్యలు మొరపెట్టుకున్నా కనికరించే నాథుడే కరువయ్యాడు. గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో ఫైబర్ నెట్ ప్రసారాలు పూర్తిగా నిలిచిపోయాయి. వేసవి సెలవలు కావడంతో పిల్లలు ఇంట్లో ఆనందంగా గడుపుదామని తల్లిదండ్రులు ఫైబర్ నెట్ నెలవారీ ప్యాకేజి 350, 450, 600 చొప్పున కట్టారు. ప్రస్తుతం నెట్ పని చేస్తున్నా టీవీ ఛానెల్స్ పూర్తిగా నిలిచిపోయాయి. లక్షల మంది వినియోగదారులు వినోదం లేక మూగబోయిన టీవీ ని చూడలేక ఆపరేటర్లకు గంటకు వందసార్లు ఫోన్ చేస్తున్నారు. దిక్కుతోచక ఆపరేటర్లు ఫోన్ స్విచాఫ్ చేసుకుంటున్నారు. ఆపరేటర్లు అధికారులకు విన్నవించుకుంటున్నా విన్నపం నాలుగు రోజులు దాటిన తర్వాత కూడా ఇంకా వస్తుంది ఇంకా వస్తుంది అని చెబుతూ కాలం వెలిబుచ్చుతున్నారు. సాంకేతిక లోపంతో సరిగ్గా సేవలందకపోయిన సిగ్నల్ రాకపోయినా ఒకరోజు సమస్య వచ్చినా వినియోగదారులు భరించేవారు, కానీ ఇప్పుడు రోజులు తరబడి ఇప్పుడు అప్పుడు అంటూ నాలుగు రోజులుగా ప్రసారాలు బంద్ అయింది. తరచూ వెండర్ మారడం, వెండర్ చెప్పుచేతుల్లో ఫైబర్ నెట్ ఉండడం సమస్యగా మారింది. సమస్య ఏమిటో అధికారులు ఆపరేటర్లతో మీటింగ్ నిర్వహించి తొందరగా టీవీ ప్రసారాలకు విఘాతం కలుగ కుండా చేయాలి. ఈ పరిణామాలు ఇట్లా ఉన్నాయి దీని వల్ల ఇబ్బందిగా ఉంది మేము టీవీ ప్రసారాలు చూపించలేకపోతు న్నాము. మేము ఎన్ని పనులు చేసినా ఎంత వర్క్ చేసినా కూడా మా వల్ల కావడం లేదని సమావేశం నిర్వహించి చెబితే, ఆపరే టర్లు వారి దోవ వారు చూసుకుంటారు. ఎమ్మెల్యేలు దగ్గరికి వెళ్లి భజన ఆడుకుంటారో లేకపోతే సీఎం దగ్గరికి వెళ్లి బతిమిలాడు కుంటారో లేకపోతే సంబంధిత శాఖ మంత్రి దగ్గరికి వెళ్లి బతిమిలాడు కుంటారో ఎవరి పని చేసుకుంటారు . అధికారులు ఏమి చెప్పకుండా ఏసీల్లో కూర్చుని మాట్లాడితే ప్రయోజనం ఏంటి. స్థానికంగా కేబుల్ ఆపరేటర్‌గా బాధపడుతున్న మనోవేదన మీకు పట్టడం లేదు. జరుగుతున్న అంతరాయం వివరించండి, ఫైబర్ నెట్ అధికారులు మూర్ఖంగా వుంటే గుండె నొప్పితో చచ్చి పోయే ఆపరేటర్లు చాలా మంది వున్నారు. క్షేత్రస్థాయిలో వినియోగదారులు ఎదుర్కుంటున్న సమస్య ఎవరు సృష్టిస్తున్నది వెండర్ సృష్టి స్తున్న సాంకేతిక పరమైన సమస్య లేక నిర్వహణ సమస్య తెలిస్తే ప్రభుత్వం పాలనపరమైన చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ అధీనంలో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ తరచూ ఫిర్యాదులు అందుతున్నా కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. అన్ని రంగాలలో దిగజారిన ప్రభుత్వం చివరికి ప్రజలకు విజ్ఞానాన్ని వినోదాన్ని పంచే టీవీ ప్రసారాలను నిలిపివేయడం సిగ్గుచేటు అని నిర్వాసితుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గంగంపల్లి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ బాబా, రెసిడెన్షియల్ వెల్ఫేర్ కేబుల్ కమ్యూనికేషన్ అధ్యక్షుడు బాయినేని నాగేంద్ర ప్రసాద్ తదితరులు సమావేశంలో తెలిపారు.

## పులివెందుల టెన్త్ టాపర్లకు ఘన సన్మానం

**- 162 మంది ప్రతిభావంతులకు**
**ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సత్కారం**
**- భూమి రెడ్డి ఉమాదేవి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం**



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తును వెలిగించే మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన 162 మంది విద్యార్థులకు 'ఘన సన్మాన' కార్యక్రమాన్ని పులివెందులలోని రవణప్ప సత్రం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భూమి రెడ్డి ఉమాదేవి చేతుల మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. బ్రాహ్మణపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదివిన "లోమడ యజ్ఞేష్ యాదవ్" 575 మార్కులతో, పాఠశాల మొదటి స్థానంలో ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులకు తాము ఎప్పుడూ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు, తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచేందుకు ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల ఆదేశాల మేరకు ప్రతి మూ డవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ గుత్తి కార్యక్రమంలో భాగంగా గుత్తి మున్సిపల్ కమీషన ర్ బి.జ బ్బార్ మియా ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సర్కిల్ నుండి రాజీవ్ సర్కిల్ వరకు స్వచ్ఛ భారత్ స్వచ్ఛ గుత్తి పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం, చెత్త వేరు చేయడం వంటి ఆరోగ్యపరమైన అవగాహనలు చేపట్టడమైనదని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మేనేజర్ రాంబాబు,శా నిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బా షా,హెల్త్ అసిస్టెంట్ నెత్తికళ్ళు, మె ప్మా టి.ఎం.సి చంద్ర శేఖర్, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి లు,మహిళా సంఘా ల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు.

## బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం..

**- లబ్ధిదారులకు చెక్కులు ఇచ్చిన మారెడ్డి లతా రెడ్డి**



**పులివెందుల - సూర్య వాస్తవం :** పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) ద్వారా ఆర్థిక భరోసా లభించింది. పులివెందుల తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కార్యాలయంలో శనివారం పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి నియోజకవర్గానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు సుమారు 10 లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్వహస్తాలతో అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న బాధితులకు ఈ ఆర్థిక సాయం అందింది. ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో తమకు ఆర్థికంగా అండగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వా నికి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు- మనగుడి- మన బాధ్యత



**వేముల- సూర్య వాస్తవం :** వేముల వంగ గడ్డ ఆంజనేయస్వామి గుడి దగ్గర వున్న కోనేరులో మన ఊరు- మనగుడి -మన బాధ్యత అంటూ గ్రామస్థులు ఉపాధి హామీపని లో భాగంగా ఇరవై ఏళ్ల నుంచి పూడికతో నిండిపోయిన కోనేరును శుభ్రం చేశారు. వంకగడ్డ ఆంజనేయస్వామి గుడికి వందల సంవత్సరాలు చరిత్ర కలిగి ఉందని కోనేరు నీరు స్వచ్ఛంగా మారి, భక్తులకు స్నానాలకు ఉపయోగపడుతుంది. ఆలయాల వద్ద జరిగే శుభకార్యాలకు, పూజలకు ఈ నీరు అందుబాటులోకి వస్తుంది. పరిసర ప్రాంతాల్లో కాలుష్యం తగ్గి, పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని భక్తులు, ప్రజలు చెప్తున్నారు. జేఈ మధుసూదన్ రెడ్డి సహాయ సహకారంతో పూడికను విజయవంతంగా తీయించడం జరిగింది. టెక్నికల్ అసిస్టెంట్ రామ్ నాయక్ మాట్లాడుతూ కోనేరులో పూడిక తీయడం ద్వారా చారిత్రక జలాశయాలకు పూర్వ వైభవం వస్తుంది. పూడిక మట్టిని తొలగించడం వలన నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి తెలిపారు. గుడి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర దీపాలతో అలరించిన "బడి పిలుస్తోంది"

- అట్టహాసంగా అవగాహన ర్యాలీ
- ప్రభుత్వ బడుల బలోపేతానికి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పిలుపు
- ప్రతి బిడ్డ బడిలో ఉండాలి.. ప్రభుత్వ విద్యను ప్రజలు నమ్మాలి : ఎమ్మెల్యే విజయశ్రీ
- కార్పొరేట్ బడులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు -
- అడ్మిషన్లు 10 శాతం పెంపే లక్ష్యం
- ప్రతి ఇంటికి విద్యా వెలుగు.. నాయుడుపేటలో ఘనంగా "బడి పిలుస్తోంది" ర్యాలీ
- ప్రభుత్వ బడులపై ప్రజల్లో విశ్వాసం పెంపే లక్ష్యం : ఎమ్మెల్యే విజయశ్రీ
- విద్యా చైతన్యంతో కదిలిన నాయుడుపేట
- భారీ ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సందడి
- ప్రభుత్వ విద్యాభివృద్ధికి ప్రజల సహకారం అవసరం : ఎమ్మెల్యే పిలుపు




**నాయుడుపేట– సూర్య వాస్తవం :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడంతో పాటు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా విద్యా ప్రమాణాలను అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "బడి పిలుస్తోంది" కార్యక్రమం నాయుడుపేట పట్టణంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ నేతృత్వంలో జరిగిన ఈ భారీ అవగాహన ర్యాలీ పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. నాయుడుపేట పట్టణంలోని జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ నుంచి ఆర్టీసీ సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు చేత పట్టిన ప్లకార్డులు, విద్యాపై అవగాహన కల్పించే నినాదాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో కనీసం 10 శాతం అడ్మిషన్లు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

ప్రభుత్వ బడుల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, నాణ్యమైన బోధన, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అధికారులు, ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, సైకిళ్లు, "తల్లికి వందనం" వంటి పథకాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ పిల్లలను గుర్తించి భవిత కేంద్రాలు, పాఠశాలల్లో చేర్పించి ప్రతి ఒక్కరికీ విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి బిడ్డకు విద్య హక్కు అని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభలో కార్పొరేట్ బడులకు ఏమాత్రం తీసిపోరని అన్నారు. ఇటీవల జరిగిన పరీక్షల్లో 600 మార్కులకు గాను 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. అలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీ అనంతరం నాయకులు, అధికారులు కలిసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి (డీఈఓ), మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ), వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్లాస్టిక్ రహిత సమాజం, జిల్లా లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :**
ప్లాస్టిక్ రహిత సమాజం.. ప్లాస్టిక్ రహిత జిల్లా మన లక్ష్యం కావాలని, స్వచ్ఛతను ప్రజలందరూ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా ప్రజలందరికీ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం రాయచోటి పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ నుండి ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీలో పారిశుద్ధ కార్మికులు, అంగన్వాడీ వర్కర్లు, ఉద్యోగులతో పాటు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 'ప్లాస్టిక్ రహిత రాష్ట్రం' అనే ఇతివృత్తంతో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి నెలా మూడవ శనివారాన్ని 'స్వచ్ఛ ఆంధ్ర దే'గా ప్రకటించినట్లు తెలిపారు. మే 2026 నెలకు సంబంధించి 'ప్లాస్టిక్ రహిత రాష్ట్రం' అనే ఇతివృత్తంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టడం, ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం మరియు వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా మొత్తాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చాలనేది మన దీర్ఘకాలిక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. వ్యర్థాల నుండి సంపదను సృష్టించే 'గ్రీన్ షాప్స్' ద్వారా ప్రజలు పొడి వ్యర్థాలను ఇచ్చి నిత్యావసర వస్తువులను పొందే వినూత్న విధానాన్ని ప్రోత్సహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

వ్యాపారస్తులు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అదేవిధంగా వినియో గదారులు వస్తువులు కొనుగోలు చేయాల నుకున్నప్పుడు ఇంటి దగ్గర నుంచే బ్యాగులు తీసుకెళ్లాలన్నారు. దీంతో ప్లాస్టిక్ బ్యాగులు తిరిగి మన ఇంటికి రావని, మన పరిసరాలు అపరిశుభ్రం కావన్నారు. ప్లాస్టిక్ ను కాల్చి వేయడం వల్ల వాటి నుంచి వచ్చే రసాయనాలతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని మనకు ఎటువంటి చెడు వ్యసనాలు లేనప్పటికీ మనం చేస్తున్నటువంటి పనులు అపరిశుభ్రత వాతావరణం వల్ల జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలను ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ లోని పారిశుద్ధ్య పనులు, మరుగుదొడ్లు, బస్టాండ్ లోని వసతులను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులు, ఇంకా మెరుగుపడాలని, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు బస్టాండ్ ఆవరణంలో నడిచే ప్రదేశంలో గ్రీన్ మ్యాట్ ను ఏర్పాటు చేయాలని, చల్లని త్రాగునీరు, మరిన్ని ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని, డస్ట్ బిన్ లను సరైన ప్రదేశాలలో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కొరకు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్ నరసింహ కుమార్,డిపిఓ రాధమ్మ,రాయచోటి మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి,ఆర్టీసీ డిఎం మహేశ్వర్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్ వర్కర్స్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భద్రత, బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన

## - ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి




**లింగాల– సూర్య వాస్తవం:** లింగాల గ్రామంలోని వెలుగు కార్యాలయంలో శనివారం మహిళా భద్రత అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వైఎస్సార్ కడప జిల్లా ఎస్పీ 'షెల్కే నచికేత్ విశ్వనాథ్' ఆదేశాలతో పులివెందుల డీఎస్పీ బి. మురళీ నాయక్, రూరల్ సీఐ శాంతిలాల్, ఉత్తర్వుల మేరకు ఐసీడీఎస్, కడప దిశ పోలీసులు సహకారంతో ఎస్ఐ డి. జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా "ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి' మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని చెప్పారు. అత్యవసర సమయంలో 112, 1091, 1972, 181, నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. 'శక్తి యాప్' డౌన్‌లోడ్ చేసుకోవాలని, దాని ద్వారా ఒక్క క్లిక్‌తో పోలీస్ సహాయం అందుతుందని వివరించారు. మహిళల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నిర్భయంగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, దిశ మహిళా పోలీసులు, వెలుగు సిబ్బంది, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత రాష్ట్రాన్ని నిర్మిద్దాం

**- ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి,**
**వై.నాగేశ్వరరావు యాదవ్ డీసీఎంస్ చైర్మన్**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**





**ప్యాపిలి – సూర్య వాస్తవం :** కర్నూలు నగరం లోని రాఘవేంద్ర నగర్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఎమ్మెల్యే గౌరీ చరితా రెడ్డి ఆధ్వర్యంలో డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ సచివాల య సిబ్బంది, టీడీపీ వార్డ్ ఇంచార్జి శైలజ యాదవ్ తో కలిసి స్వచ్ఛ భారత్ స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వ హించారు. అనంతరం ప్యాపిలి పట్టణంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్యాపిలి టీడీపీ నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని మరియు దేశాన్ని సుభిక్షంగా ఉంచాలంటే ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ కప్పులు, ప్లాస్టిక్ పేపర్స్ పూర్తిగా నిషేధించాలి, ప్లాస్టిక్ వాడకం ద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉందని ప్రభుత్వం సూచించడం జరిగింది. మళ్లీ పాత విధానాలను మొదలుపెట్టి రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా మార్చాలని పిలుపునిచ్చారు. ఇందనం ఆదా చేయుటకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు రాష్ట్రస్థాయిలో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని క్లస్టర్ల వారిగా ఈ నెల 27, 28, 29 తేదీలలో వర్చువల్ ద్వారా నిర్వహించడం జరుగుతుంది. కావున, మహానాడు కార్యక్రమాన్ని జూమ్ మీటింగ్ ద్వారా పాల్గొని విజయవంతం చేయవలసినదిగా పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను అలాగే అన్నదాత సుఖీభవ, పోలవరం ప్రాజెక్టు అమరావతి నిర్మాణం వంటి పథకాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి, తెలుగుదేశం ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమమే టిడిపి ధ్యేయమని ప్రతి ఒక్కరికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీఓ శ్రీనివాస రెడ్డి



**సింహాద్రిపురం – సూర్య వాస్తవం:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ )శ్రీనివాస రెడ్డి శనివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఆయన సుంకేసుల, లోమడ, తెలికి గ్రామ పంచాయతీల పరిధిలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల హాజరు,మస్టర్లు మరియు పని ప్రదేశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం యన్ యం యం ఎస్ (నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం )యాప్ ద్వారా హాజరు నమోదు చేయడంలో ఎటువంటి సాంకేతిక సమస్యలు లేవు.కాబట్టి గ్రామీణ ప్రాంతాల్లోని శ్రామికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డీ పేరుకొన్నారు. అర్హులైన కూలీలందరూ ఉపాధి పనులకు హాజరై,ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పథకం ద్వారా ఉపాధి పొందాలని ఆయన కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వింగ్ ప్రెసిడెంట్‌గా సిద్ధవటం హరీష్ రెడ్డి నియామకం



**యాడికి –సూర్యవాస్తవం :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యాడికి మండల సోషల్ మీడియా వింగ్ ప్రెసిడెంట్ గా హరీష్ రెడ్డి నియమితులయ్యారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, తాడిపత్రి నియోజకవర్గ సమన్వయకర్త పెద్దారెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది., మండల నాయకులు,సాకారంతో మండల స్థాయి సీనియర్ నాయకులందరి ఏకాభిప్రాయంతో నన్ను ఈ బాధ్యతలకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డికి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి తనకు మద్దతుగా నిలిచిన మండల సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

**- సీపీఎం ఆధ్వర్యంలో ఆటోకి తాళ్లు కట్టి లాగుతూ వినూత్న నిరసన**

**- సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్**



**డోన్ -సూర్య వాస్తవం :** పెట్రోల్, డీజల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని ఆరోపిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం డోన్ పట్టణంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ నుంచి గాంధీ విగ్రహం వరకు ఆటోకు తాళ్లు కట్టి లాగుతూ సీపీయం నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీయం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, పట్టణ, మండల కమిటీ సభ్యులు నాగమద్దయ్య, చిన్న రహిమాన్, షేమిమ్ బేగం, నక్కి హరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 5 రాష్ట్రాలు ఎన్నికలకు ముందు ఈ దేశంలో ఇటువంటి ధరలు పెంచబోమని ప్రజలకు అవసరమైన చమురు నిలువలు పుష్కలంగా మన దేశంలో ఉన్నాయని నమ్మవలకి ప్రచారం చేసిన ప్రధాన మంత్రి ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత దేశంలోని రాష్ట్రంలోని చిరు వ్యాపారులు పేద ప్రజల పుట్టగొట్టే విధంగా గ్యాస్ ధరలను పెంచి ప్రజలను మోసం మోసం చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు భారతదేశాన్ని చమురు సంక్షోభం నుండి కాపాడుతామంటూ రష్యా దేశం ముందుకు వస్తే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కి మోకరేలిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డోనాల్డ్ ట్రంప్ చేతిలో రిమోట్ కంట్రోల్ గా తయారై దేశ చమురు సంక్షోభానికి కారణం అవుతూ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి మరోసారి ప్రజలను మోసం చేయడానికి పొదుపు జపం చేస్తున్నాడని వారు ఆరోపించారు దేశంలో పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా భారీగా పెరిగాయని విమర్శించారు. దీంతో పేద మరియు మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒకవైపు ప్రజల ఆదాయం తగ్గిపోతుండగా మరోవైపు ధరల భారంతో ప్రభుత్వాలు ప్రజలను నలిపేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల పేరుతో ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నాయని ఆరోపించారు. తక్షణమే పెంచిన పెట్రోల్, డీజల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, మద్దిలేటి, శ్రీనివాసులు, గోపాల్, సుధాకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడుకాన్ని తగ్గించి గ్రామాలను స్వచ్ఛందంగా మారుద్దాం

**- స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో**



**పామిడి - సూర్య వాస్తవం :** పామిడి పంచాయతీ నందు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, 3వ శనివారం "గ్రీన్ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఆంధ్ర" అను థీమ్ క్రింద అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా పామిడమ్మ గుడి వద్ద ప్రజలకు సింగల్ ఉస్ ప్లాస్టిక్ వాడుకను తగ్గించి ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించాలని అవగాహన కార్యక్రమములు నిర్వహించడం జరిగినది. షాపుల యజమానులకు బయోడిగ్రెడబుల్, బట్టతో తయారు చేసిన సంచులను మాత్రమే వాడవలసినదిగా తెలిపారు. తదుపరి పామిడి హైవే వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డు నందు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు

**- చైర్మన్ కల్లూరు వెంకటస్వామి**



**గండి - సూర్య వాస్తవం:** జిల్లాలోనే పుణ్యక్షేత్రంమైన గండి క్షేత్రంలో భక్తుల కొరకు తాగునీటి సౌకర్యం కల్పించినట్టు దేవస్థాన చైర్మన్ తెలిపారు. శనివారం గండి క్షేత్రాన్ని భారీగా భక్తులు తరలివచ్చారు, ఈ నేపథంలో వేసవి దృష్టిలో పెట్టుకొని త్రాగునీటిని ఏర్పాటు చేసినట్లు, గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అందజేసినందుకు ఆలయ సిబ్బంది సహకరించారు అన్నారు. ఈ తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కలసికట్టుగా మహానాడును విజయవంతం చేద్దాం...

**- ప్రతి కార్యకర్త మినీ మహానాడు విజయవంతం చేయాలి..ఎమ్మెల్యే కాలవ పిలుపు**




**రాయదుర్గం -సూర్య వాస్తవం :** తెలుగుదేశం పార్టీ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న మహానాడు విజయవంతానికి పార్టీ శ్రేణులంతా సమన్వయంతో, కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ నాయకులకు సూచించారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూతు కమిటీలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. మహానాడులో ప్రతి అంశాన్ని గ్రేడింగ్ చేస్తారని, అందులో మనం వెనక పడకుండా అన్నింటిలో ముందుండాలని సూచించారు. పార్టీలో అప్పుడప్పుడు వచ్చే చిన్న చిన్న సమస్యలను పెద్దవిగా మార్చుకొని పార్టీ ప్రతిష్ట దెబ్బతినేలా వ్యవహరించకూడదన్నారు. వ్యక్తిగత విభేదాల కంటే పార్టీ బలోపేతమే ముఖ్యమని, ప్రతి కార్యకర్త పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలని సూచించారు. గత రెండేళ్లుగా రాయదుర్గం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషి, పడుతున్న శ్రమ, కష్ట నష్టాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం సాధించిన ఫలితాలను ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయడం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీపై విశ్వాసాన్ని మరింత పెంచాలని కోరారు. నిత్యం ప్రజలతో ఉన్నప్పుడే గుర్తింపు లభిస్తుందన్నారు. ఎవరికి వారు విశాల దృక్పథంతో ఆలోచిస్తే చిన్నచిన్న సమస్యలు కనిపించవన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు. మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ సంసిద్ధం అవుతోం దన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీ అభివృద్ధికి కలసికట్టుగా పనిచేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



అటు మున్సిపల్ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామ పంచాయతీల్లో విజయ భేరి మోగించేలా చక్కటి ప్రణాళికతో పని చేయాలన్నారు. మన ప్రాంతంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ, అభిమానంతోనే రాయదుర్గం నియోజకవర్గానికి ఎక్కువగా నిధులు లభిస్తున్నాయని తెలిపారు. చంద్రబాబు నాయుడు వల్ల మన నియోజక వర్గానికి జరుగుతున్న మేలును ప్రతి ఇంట్లో బలంగా వినిపించాలన్నారు. మన విజయాలను పార్టీ వేదికలపై చర్చించాలన్నారు. ప్రభుత్వం చేసిన మేలు ప్రజల్లో చెప్పుకోలేక పోయినందునే 2019 ఎన్నికల్లో ఓడిపోయామన్నారు.. కూటమి పాలనలో రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్య రంగాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని వివరించారు. ఆ దేవదేవుడి అనుగ్రహం, ప్రజల ఆశీస్సులు ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. మనం ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. మహానాడు సభను ఘన విజయవంతం చేయడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్లు వన్నారెడ్డి కురుబ మల్లెన్న, కాదలూరు మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కార్పొరేషన్ డైరెక్టర్లు నాగల్లీ రాజు, పోరాళ్ల పురుషోత్తం, మాజీ వైస్ చైర్మన్లు కడ్డిపూడి మహబూబ్ బాషా, గాజుల వెంకటేశులు, కొత్తపల్లి మల్లికార్జున, మాజీ అధ్యక్షుడు బలరామి రెడ్డి, కేశవ రెడ్డి, ఇనాయత్, మల్లీడు శ్రీనివాసులు, మారుతీ, పూజారి తిప్పయ్య, బంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లు పోలీసుల పనితీరు గురించి మాట్లాడటం విడ్డూరం

**- వైకాపా నాయకుల ధ్వజం**



**పులివెందుల - సూర్య వాస్తవం:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిపై రౌడీషీటర్ విజయ్‌కుమార్ రెడ్డి అవగాహన రాహిత్యంతో చేసిన ఆరోపణలను వైకాపా నేతలు తీవ్రంగా ఖండించారు. పులివెందులలో జగన్ క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైకాపా నాయకులు పద్మనాభరెడ్డి, నాగేంద్రరెడ్డి, కొంగనపల్లి రవి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, భాస్కర్ రెడ్డి మాట్లాడారు. అక్రమ దందాలు, భూకబ్జాలకు పాల్పడే విజయ్ కుమార్ రెడ్డి పోలీసుల పనితీరును విమర్శించడం 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు'ఉందన్నారు. జేఎన్టీయూ కాలేజీలో ఒకప్పుడు చిరుద్యోగిగా ఉంటూ అద్దె ఇంట్లో ఉన్న విజయ్ కుమార్ రెడ్డి, ఈ రోజు విలాసవంతమైన భవనాలు, లగ్జరీ కార్లలో తిరుగుతూ అక్రమంగా ఎలా సంపాదించారో సమాధానం చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. అభం శుభం తెలియని యువతకు మద్యం ఆశ చూపి తన వెనుక తిప్పుకుంటూ, అక్రమాలకు అడ్డువచ్చిన వారిపై దాడులు చేయడం విజయ్ కుమార్ రెడ్డి నైజమని మండిపడ్డారు. సొంత పుట్టినరోజు వేడుకల్లో చిన్నపిల్లలతో మద్యం పోయిస్తూ చిందులు వేయించి, ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెట్టడం ఆయన వికృత సంస్కృతికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు.

కృష్ణుడి గుడి సమీపంలోని ప్లాట్ ఓనర్ల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసిన విజయ్ కుమార్ రెడ్డి అల్లరిమూకలు, ఇప్పుడు కోతి సమాధి వద్ద ఉన్న ప్లాట్ యజమానులను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వైకాపా నేతలు ఆరోపించారు. బాధితులైన పేద ప్రజలను వైకాపా నాయకులు ఆర్డీవో కార్యాలయానికి తీసుకెళ్తే, విజయ్ కుమార్ రెడ్డి అనుచరులు అనుమతి లేకుండా గన్‌మెన్‌లతో లోపలికి వచ్చి, సాక్షాత్తూ ఆర్డీవో, సీఐ ముందే పేదలను బెదిరించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ?పాత కేసులపై రాజకీయం ?భూములపై అక్రమాలు సాగకపోవడంతోనే ఇప్పుడు అంబకపల్లి నాగరాజు హత్య కేసును కొత్తగా తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. ఆనాడే బాధితుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానితులపై కేసులు నమోదయ్యాయని, ఈ విషయంలో వైకాపా నాయకులను భయపెట్టలేరని స్పష్టం చేశారు. ప్రతి చిన్న విషయానికి పీఏ రాఘవరెడ్డిని లాగడం సమంజసం కాదన్నారు. ?వైకాపా నాయకులు విజయ్ కుమార్ రెడ్డి గత వైఖరిని ఎండగడుతూ పలు ప్రశ్నలు సంధించారు

**అర్ధరాత్రి పూట సొంత కారులో వచ్చి వైకాపా ఫ్లెక్సీలను చింపడం నిజం కాదా?**

వైఎస్సార్ విగ్రహానికి చుట్టిన టీడీపీ జెండాలను తొలగించారనే నెపంతో వైకాపా నేతలపై దొంగ కేసులు పెట్టించేందుకు కాళ్లకు దొంగ కట్లు కట్టుకున్నది వాస్తవం కాదా? వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే గుంటూరుకు వెళ్లి కిడ్నాప్‌లు, హత్యాయత్నాలకు పాల్పడింది నిజం కాదా? ఒకవేళ ప్రభుత్వం టార్గెట్ చేసి ఉంటే మీ ఆటలు సాగేవా??మీ నాయకుల తోటలో పేకాట ఆడిస్తుండగా పట్టుకున్న సబ్ ఇన్‌స్పెక్టర్‌పై స్టేషన్‌కు వెళ్లి దాడికి ప్రయత్నించిన చరిత్ర మీది కాదా?ప్రస్తుత పోలీస్ అధికారి నిజాయితీ ముందు నీ పేకాట స్థావరాలు, అరాచకాలు సాగడం లేదనే అసహనంతోనే నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నావు. విజయ్ కుమార్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు, ఊకదంపుడు ఉపన్యాసాలకు ఇక్కడెవరూ భయపడే ప్రసక్తే లేదు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని వైకాపా నాయకులు హెచ్చరించారు.

# తాగునీటి కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**వజ్రకరూరు- సూర్య వాస్తవం:** ఉమ్మడి జిల్లాల పరిధిలోని సత్యసాయి రక్షిత తాగునీటి పథకం కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మే 5వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు గల ముఖ్య కారణాలు కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని, పిల్లల చదువులకు, ఇతర అవసరాలకు నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్‌లో ఈ పథకం నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయించలేదని, దీనివల్ల ప్రాజెక్టు మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలు దాదాపు 28 సంవత్సరాలుగా నిరంతరాయంగా ప్రజల దాహార్తిని తీరుస్తున్న తమకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదని, అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదని డిమాండ్ చేస్తున్నారు. నిర్వహణ బాధ్యతలు ఈ తాగునీటి పథకాన్ని జిల్లా పరిషత్‌కు అప్పగించకూడదని, పాత పద్ధతిలోనే బోర్డు లేదా ట్రస్ట్ ఆధీనంలోనే కొనసాగించాలని వారు కోరుతున్నారు. ఈ నిరవధిక



సమ్మె మే 5వ తేదీన ప్రారంభమైంది. కొత్త చెరువు, పీఏబీఆర్ డ్యాం, వజ్రకరూరు, తాడిపత్రి, కళ్యాణదుర్గం, గుత్తి, పామిడి వంటి పలు ప్రాంతాల్లోని పంప్ హౌస్‌లు తహసీల్దార్ కార్యాలయాల వద్ద కార్మికులు రిలే నిరాహార దీక్షలు, మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసనలు చేపట్టారు. ఈ సమ్మె కారణంగా ఉమ్మడి జిల్లా పరిధిలోని వందలాది గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తామని స్థానిక ప్రజాప్రతినిధులు కార్మికులకు హామీ ఇస్తున్నారు. కానీ అది కార్యరూపం దాల్చడం లేదు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని దీనిని పరిష్కరించాలని కార్మికులు కోరుకుంటున్నారు.

## చిరంజీవితో ఊటీలో డ్యాన్స్...
# పాత జ్ఞాపకాలను పంచుకున్న మీనాక్షి శేషాద్రి



చిరంజీవితో కలిసి నటించిన 'లష్కరా' పాటను గుర్తుచేసుకున్న మీనాక్షి శేషాద్రి
సోషల్ మీడియాలో పాటకు మళ్లీ డాన్స్ చేసి వీడియో షేర్ చేసిన నటి
చిరంజీవి గొప్ప నృత్యకారుడని, ఆయనతో పనిచేయడం ఆనందంగా ఉందని ప్రశంస
'ఆజ్ కా గూండా రాజ్' సినిమా కోసం ఊటీలో చిత్రీకరించిన పాట ఇది ప్రస్తుతం సినిమాలకు దూరంగా అమెరికాలో నివసిస్తున్న మీనాక్షి శేషాద్రి

ఒకప్పటి బాలీవుడ్ ప్రముఖ నటి మీనాక్షి శేషాద్రి, మెగాస్టార్ చిరంజీవితో తనకున్న పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సుమారు 3 దశాబ్దాల క్రితం చిరంజీవితో కలిసి 'ఆజ్ కా గూండా రాజ్' సినిమా కోసం ఊటీలో చిత్రీకరించిన 'లష్కరా' పాట రోజులను గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. ఆ పాటకు మరోసారి స్టెప్పులేస్తూ ఒక వీడియోను అభిమానులతో పంచుకున్నారు.

శుక్రవారం రాత్రి పోస్ట్ చేసిన ఈ వీడియోలో, మీనాక్షి నలుపు రంగు దుస్తుల్లో ఎంతో గ్రేస్‌ఫుల్‌గా డాన్స్ చేస్తూ కనిపించారు. ఈ సందర్భంగా ఆమె చిరంజీవిని ప్రశంసించారు. "చిరంజీవి ఒక గొప్ప నృత్యకారుడు. ఆయనతో కలిసి పనిచేయడం నాకు చాలా ఆనందాన్నిచ్చింది. అందుకే ఆ చిత్రంలో మేమిద్దరం కలిసి చాలా డాన్స్ నంబర్లు చేశాం. 'లష్కరా' పాటను ఊటీలోని అందమైన లొకేషన్లలో చిత్రీకరించాం" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.రవిరాజా పినిశెట్టి దర్శకత్వంలో 1992లో వచ్చిన హిందీ యాక్షన్ చిత్రం 'ఆజ్ కా గూండా రాజ్'. ఇందులో చిరంజీవి, మీనాక్షి శేషాద్రి జంటగా నటించారు. అవినీతి, అన్యాయాలపై ఓ సామాన్యుడు చేసే పోరాటమే ఈ చిత్ర కథ. ఈ సినిమాలోని 'లష్కరా' పాట అప్పట్లో పెద్ద హిట్ అయింది.సుభాష్ ఘాయ్ 'హీరో' చిత్రంతో మీనాక్షి శేషాద్రి బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. 'దామిని', 'ఘయాల్' వంటి సూపర్ హిట్ చిత్రాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. కెరీర్ మంచి ఫామ్‌లో ఉన్నప్పుడే సినీ పరిశ్రమకు దూరమై, అమెరికాలో స్థిరపడ్డారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ తన పాత జ్ఞాపకాలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఈ పోస్ట్‌కు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తోంది.

# విజయ్ చాలా సరదాగా ఉంటారు:
## మాళవిక మోహనన్

- విజయ్‌తో కలిసి నటించిన జ్ఞాపకాలను పంచుకున్న మాళవిక
- ప్రతి చిన్న విషయంపై విజయ్ దృష్టి పెట్టి నటిస్తారని వెల్లడి
- స్టార్ల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానన్న మాళవిక



టాలీవుడ్, కోలీవుడ్‌లలో వరుస క్రేజీ ఆఫర్లు అందుకుంటూ హీరోయిన్ మాళవిక మోహనన్ దూసుకుపోతోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. వారిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'మాస్టర్' సినిమా షూటింగ్ జ్ఞాపకాలను ఆమె ఈ సందర్భంగా పంచుకున్నారు. 'మాస్టర్' సినిమా మొదటి రోజు షూటింగ్‌లోనే తనకు చాలా కష్టమైన సీన్ ఎదురైందని, దానివల్ల తన ఫోకస్ మొత్తం డైలాగ్స్‌పైనే పెట్టాల్సి వచ్చిందని మాళవిక తెలిపారు. అయితే, విజయ్ మాత్రం ఎంతటి కష్టమైన సీన్ అయినా సరే.. ఎంతో ప్రశాంతంగా (కూల్‌గా), ప్రతి చిన్న విషయంపై దృష్టి పెడుతూ నటిస్తారని ఆమె కొనియాడారు. సెట్స్‌లో ఆయన అందరితో చాలా సరదాగా ఉంటారని చెప్పారు.

మోహన్ లాల్, రజనీకాంత్, విజయ్ వంటి సీనియర్ మోస్ట్ సూపర్ స్టార్ల నుంచి ఎన్నో విలువైన విషయాలు నేర్చుకున్నానని మాళవిక వెల్లడించారు. ముఖ్యంగా వారి టైమ్ మేనేజ్‌మెంట్, క్రమశిక్షణ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. ఉదయం 7 గంటలకు షూటింగ్ అని చెబితే.. వారు ఉదయమే 6.55 కల్లా సెట్స్‌లో హాజరవుతారని స్పష్టం చేశారు. అంతటి పెద్ద స్టార్స్ సమయపాలన పాటించడం వల్లే ఇండస్ట్రీలో నిర్మాతలకు భారీగా డబ్బు వృథా కాకుండా ఉంటుందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# చెలరేగిన బ్యాటర్లు

- అలెన్, రఘువంశీ, గ్రీన్ అర్ధసెంచరీలు
- కోల్ కతా నైట్ రైడర్స్ 247/2



**కోల్ కతా :** ప్లే-ఆఫ్స్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. కెప్టెన్ రహానే నిరాశపరిచినా.. అలెన్, రఘువంశీ గుజరాత్ బౌలర్లకు చుక్కలు చూపించారు. దీంతో తొలిగా బ్యాటింగ్ కు దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 247 పరుగుల భారీ స్కోర్ చేసింది. అలెన్ (93; 35 బంతుల్లో 4 ఫోర్లు 10 సిక్సర్లు), రఘువంశీ (82నాటౌట్; 44 బంతుల్లో 4 ఫోర్లు, 7సిక్సర్లు), కామెరూన్ గ్రీన్ (52నాటౌట్; 28 బంతుల్లో 3 ఫోర్లు, 4సిక్సర్లు) బ్యాటింగ్‌లో విధ్వంసం సృష్టించారు. కెప్టెన్ అజింక్య రహానే (14) విఫలమయ్యాడు. దీంతో ఐపీఎల్ 2026లో కోల్ కతా మరోసారి భారీ స్కోర్ నమోదుచేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్ కతా ఓపెనర్ అలెన్ అలెన్ గుజరాత్ బౌల విరుచుపడ్డాడు. వ్యక్తిగత స్కోర్ 93 పరుగుల వద్ద ఔటై తృటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. ఆ తర్వాత అంగ్‌క్రిష్ రఘువంశీ (82), కామెరూన్ గ్రీన్(52) అర్ధ సెంచరీలతో చెలరేగారు. రఘువంశీకి ఈ సీజన్‌లో ఇది ఐదో అర్ధ సెంచరీ కావడం విశేషం. గుజరాత్ బౌలర్లలో సిరాజ్, సాయి కిషోర్ తలొక వికెట్ పడగొట్టారు.

**అహ్మదాబాద్‌లో ఐసిసి సమావేశం**

ఐపీఎల్ 2026 ఫైనల్ జరిగే రోజే అహ్మదాబాద్ లో ఐసిసి కీలక సమావేశం కానుంది. మే 21న చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ కమిటీ వర్చువల్ సమావేశం నిర్వహించనున్నట్లు.. ఆ తర్వాత మే 30-31 తేదీల్లో ఐసిసి బోర్డు ప్రత్యక్ష సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ప్రపంచ క్రికెట్ బోర్డుల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. అయితే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ హాజరుపై మాత్రం సందిగ్ధత నెలకొంది. వాస్తవానికి ఈ సమావేశాలను మార్చి లేదా ఏప్రిల్‌లో ఖతార్‌లో నిర్వహించాలని భావించారు.

కానీ యుద్ధం కారణంగా వాయిదా వేశారు. అనంతరం దీనిని అహ్మదాబాద్‌కు మార్చారు. భారత్-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతినండతో ఐసిసి సభ్యుడైన నఖ్వీ అహ్మదాబాద్‌కు రాకపోవచ్చనే ఊహాగానాలు విన వస్తున్నాయి. వస్తున్నాయి. మరోవైపు, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనున్న ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌కు నఖ్వీకి ఆహ్వానం పంపినట్లు సమాచారం.

**స్కోర్ బోర్డు...**

కోల్ కతా నైట్ రైడర్స్ : రహానే (బి)సిరాజ్ 14, అలెన్ (సి)రషీద్ ఖాన్ (బి)సాయి కిషోర్ 93, రఘువంశీ (నాటౌట్) 82, గ్రీన్ (నాటౌట్) 52, అదనం 6. (20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి) 247పరుగులు.
వికెట్ల పతనం: 1/44, 2/139
బౌలింగ్: సిరాజ్ 4-0-50-1, రబడా 4-0-40-0, హోల్డర్ 4-0-39-0, రషీద్ ఖాన్ 4-0-57-0, సాయి కిషోర్ 3-0-38-1, ఆర్షాద్ ఖాన్ 1-0-22-0.



## మహిళల టీ 20 క్రికెట్ లో ఫాతిమా సనా ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డు

**క్రీడలు :** మహిళల టీ 20 క్రికెట్ లో ఫాస్టెస్టు హాఫ్ సెంచరీ నమోదైంది. పాకిస్థానీ మహిళా టీ 20 జట్టు కెప్టెన్ ఫాతిమా సనా రికార్డు ఫాస్టెస్టు హాఫ్ సెంచరీ కొత్త రికార్డు సృష్టించారు. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో 15 బంతుల్లోనే అర్ధ శతకం బాదారు. ఈ క్రమంలోనే రిచా ఘోష్, సోఫీ డివైన్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (18 బంతుల్లో) రికార్డును ఫాతిమా సనా అధిగమించారు. కరాచీలో జింబాబ్వేతో జరిగిన మూడవ టీ20లో పాకిస్థాన్ కెప్టెన్ ఫాతిమా సనా కేవలం 15 బంతుల్లోనే అర్ధశతకం సాధించి, మహిళల టీ20లలో అత్యంత వేగవంతమైన అర్ధశతకం రికార్డును బద్దలు కొట్టింది. గతంలో 18 బంతుల్లో అర్ధశతకాలు సాధించిన సోఫీ డివైన్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్, రిచా ఘోష్ అనే ముగ్గురు క్రీడాకారిణుల పేరిట ఉన్న రికార్డును సనా అధిగమించింది.

జింబాబ్వేతో జరిగిన ఆఖరి టీ20లో పాకిస్థాన్ బ్యాటింగ్ ఎంచుకున్న తర్వాత, 16.2 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 152 పరుగుల వద్ద బ్యాటింగ్ కు వచ్చిన సనా ధనాధన్ బ్యాటింగ్ తో రికార్డు హాఫ్ సెంచరీ సాధించింది . ఆమె మిషెల్ మవుంగా బౌలింగ్ లో తన మొదటి బంతికే ఫోర్ తో ప్రారంభించి, ఆ తర్వాతి బంతికే సింగిల్ తీసి, కుడ్జాయ్ చిగోరా బౌలింగ్ లో వరుసగా నాలుగు ఫోర్లతో విరుచుకుపడింది. 19వ ఓవర్ లో నోమ్వెలో సిబాండా బౌలింగ్ లో 4, 4, 6, 6, 4 కొట్టి తన జోరును కొనసాగించింది. ఆ ఓవర్ లో 24 పరుగులు రావడంతో, ఇంకా ఒక ఓవర్ మిగిలి ఉండగానే సనా 14 బంతుల్లో 48 పరుగులతో నాటౌట్ గా నిలిచింది. ఈలోగా, మరో ఎండ్ లో సైరా జబీన్ 31 బంతుల్లో 49 పరుగులకు చేరుకుంది.చివరి ఓవర్‌లోని రెండో బంతికి జిమును బౌలింగ్‌లో రెండు పరుగులు తీసి సనా తన చారిత్రాత్మక అర్ధశతకాన్ని పూర్తి చేసుకుంది. ఆ తర్వాత మరో రెండు ఫోర్లతో ఇన్నింగ్స్‌ను ముగించి, కేవలం 19 బంతుల్లో 62 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో సనా 10 ఫోర్లు, రెండు సిక్సర్లతో రాణించింది. జబీన్ 32 బంతుల్లో 8ఫోర్లతో 50 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, పాకిస్థాన్ 4 వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసింది.అయేషా జాఫర్ 28బంతుల్లో 9ఫోర్లతో 45 పరుగులు చేసింది.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని నిరసన

## మోటార్ సైకిళ్లను తాళ్లతో లాగిన తులసి రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు



**వేంపల్లె - సూర్య వాస్తవం :** పెట్రోలు, డీజిల్ ధరల పెంపునకు నిరసనగా శనివారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు మోటార్ బైకులకు తాళ్లు కట్టి లాగుతూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రజలు మోటార్ బైకులు, కార్లలో ప్రయాణించే పరిస్థితి లేదని, ఎద్దుల బండ్ల మీదగాని,సైకిల్ల మీద గాని ప్రయాణించాల్సిన పరిస్థితి వచ్చిందని యెద్దేవా చేశారు. మోడీ ప్రభుత్వం కూతల, కోతల, వాతల ప్రభుత్వంగా తయారయిందని ధ్వజమేత్తారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర పెరిగింది కాబట్టి దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెంచాల్సి వచ్చిందని కేంద్ర ప్రభుత్వం చెప్పడంలో సహితుకత లేదన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో తగ్గినప్పుడు దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడం లేదు. అక్కడ పెంచినప్పుడు మాత్రం ఇక్కడ పెంచుతున్నారు. అక్కడ తగ్గినప్పుడు మాత్రము ఇక్కడ తగ్గించడం లేదు 2008లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర బారేల్ కు 147 డాలర్లుగా ఉండేది.అటువంటి పరిస్థితిలో కూడా దేశంలో లీటర్ పెట్రోల్ ధర 50 రూపాయలు,డీజిల్ ధర 34 రూపాయలుగా ఉండేది.

ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ధర పెరిగినప్పటికీ ఇప్పుడు కూడా బారెల్ 105 డాలర్లు మాత్రమే ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో దేశంలో 113 రూపాయలకు లీటర్ పెట్రోల్, 101 రూపాయలకు డీజిల్ ధర పెంచడం న్యాయమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ అసమర్థతకు,దోపిడీ విధానానికి ఇది మచ్చుతునక అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ లోనే పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువ ఉండడం శోచనీయం.పెట్రోల్ ధర లీటర్ కు కర్ణాటకలో 106 రూపాయలు, తమిళనాడులో 104 రూపాయలు ఉండగా ఆంధ్రప్రదేశ్లో 113 రూపాయలు ఉండడం శోచనీయం.అదేవిధంగా లీటర్ డీజిల్ ధర కర్ణాటకలో 94 రూపాయలు, తమిళనాడులో 95 రూపాయలు ఉండగా ఆంధ్రప్రదేశ్లో 101 రూపాయలు ఉండడం గమనార్హం. దీనికి కారణం ఆంధ్రప్రదేశ్లో పెట్రోల్,డీజిల్ మీద వ్యాట్ శాతం ఎక్కువగా ఉండడం.పెట్రోల్ మీద కర్ణాటకలో వ్యాట్ 29.84 శాతం, తమిళనాడులో 13 శాతం కాగా ఆంధ్రప్రదేశ్లో 31 శాతం ఉంది అదేవిధంగా డీజిల్ మీద వ్యాట్ కర్ణాటకలో 21. 17%, తమిళనాడులో 11% కాగా ఆంధ్రప్రదేశ్లో 22.25% గా ఉంది దీనికి తోడు ఆంధ్రప్రదేశ్లో లీటర్ పెట్రోల్,డీజిల్ మీద నాలుగు రూపాయలు అదనపు వ్యాట్,ఒక రూపాయి రోడ్ డెవలప్మెంట్ సెస్సు ఉన్నాయి . వీటన్నింటి వలన తడిసి మోపెడయ్ ఆంధ్రప్రదేశ్లో పెట్రోల్ డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయ.

**కాంగ్రెస్ డిమాండ్లు**

1. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు,డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి.
2. లేదా కేంద్ర ఇంధన శాఖ మంత్రి గాని,ప్రధానమంత్రి గాని రాజీనామా చేయాలి
3. ఆంధ్రప్రదేశ ప్రభుత్వం పెట్రోలు డీజిల్ మీద వ్యాట్ శాతం తగ్గించాలి.
4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్రోలు డీజిల్ మీద అదనపు వ్యాట్ శాతాన్ని ఉపసంహరించుకోవాలి.
5. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ మీద రోడ్ డెవలప్మెంట్ శాతాన్ని ఉపసంహరించుకోవాలి.

ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,వేమయ్య,బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జూదరులపై పోలీసుల ఉక్కుపాదం

- రూ 2.75 లక్షల నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ మురళి నాయక్



**వేంపల్లె - సూర్య వాస్తవం :** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ హెచ్చరించారు. శనివారం మండలంలోని బక్కన్న గారి పల్లె సమీపంలో జూదం ఆడుతున్న ఎనిమిది మంది జూదరులను వేంపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారి వద్ద నుండి రెండు లక్షల 75 వేల రూపాయల నగదు ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ, ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే జూదం, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక చర్యలను ఏమాత్రం సహించబోమన్నారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. వేంపల్లి పోలీసులు సమయానికి స్పందించి జూదరులను పట్టుకోవడం అభినందనీయమని తెలిపారు. జూదరులను అరెస్టు చేసిన వేంపల్లి సీఐ నరసింహులు,ఎస్ఐలు తిరుపాల్ నాయక్, తాహిర్ హుస్సేన్, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# వైసీపీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా లోమడ రామాంజనేయ రెడ్డి నియామకం



**చక్రాయిపేట - సూర్య వాస్తవం :** కడప జిల్లా చక్రాయపేట మండలం కె.రాజుపల్లె గ్రామానికి చెందిన లోమడ రామాంజనేయరెడ్డికి వైఎస్ఆర్సిపిలో అపూర్వ గౌరవం దక్కింది. రామాంజనేయరెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ నన్నునమ్మి నాకు పార్టీలో ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ అధినేత జగనన్నకు కృతజ్ఞతలు తెలియ జే స్తున్నాను. చక్రాయపేట మండల యూత్ కన్వీనర్గా పార్టీ కోసం తాను కష్టపడిన విషయం గుర్తించి జిల్లా యువజన విభాగంలో స్థానం కల్పించేందుకు కృషి చేసిన కడప పార్ల మెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి కి పులివెందుల ఇంచార్జి వైఎస్ భాస్కర్ రెడ్డికి,మండల ఇంచార్జి వైఎస్ కొండారెడ్డికి, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి సతీష్ రెడ్డికి హృదయ పూర్వక ధన్య వాదములు తెలియజే యుచున్నాను. అలాగే తనకు సహకరిస్తు వచ్చిన మండల నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీఅందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కష్ట పడతానని పార్టీ బలోపేతానికి కృషి తెస్తానని తెలిపారు.

# స్వచ్ఛ రాయదుర్గం లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి..

- మున్సిపాలిటీలో శానిటేషన్ డ్రైవ్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్...
- స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి





**రాయదుర్గం - సూర్య వాస్తవం :** ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాయదుర్గం మున్సిపాలిటీలో చేపట్టిన ఒకరోజు ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఐదు మున్సిపాలిటీలలో ఒకరోజు ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించడం జరిగిందని, ప్రతిరోజు శానిటేషన్ సిబ్బంది పారిశుధ్య పనులు చేస్తుంటారని, కానీ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 24 గంటల సమయంలో ఎక్కడైతే మనకు కనిపించే కుప్పలు ఉన్నాయో అవన్నీ ఒకరోజు ఇంటెన్సివ్ గా చెత్త తీయాలనే ఉద్దేశంతో శానిటేషన్ డ్రైవ్ చేయటం జరిగిందన్నారు. రాయదుర్గంలో పలు చోట్ల ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్ ని తనిఖీ చేశామన్నారు. రాయదుర్గంలో సుమారు లక్ష టన్నుల దాకా బయో-రెమిడియేషన్ జరుగుతున్నాయని, దానిలో 25,000 టన్నులు ఇప్పటికి కాగా, ఇంకా 75,000 టన్నుల దాకా చేయాల్సినవి ఉన్నాయని, వచ్చే ఒకటి రెండు నెలల్లో బయో-రెమిడియేషన్ పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుంద న్నారు. చాలా చోట్ల ప్రజలు తమ ఇంటిని శుభ్రంగా ఉంచుకునే దిశలో ఏవైతే షాపుల నుంచి తీసుకున్న ప్లాస్టిక్ వ్యర్థాలు తదితర రకరకాల ఐటమ్స్ కావచ్చు వాటిని సైడ్ డ్రైన్స్‌లో పారేయడం జరుగుతోందని, ప్రజలు కూడా కొంతవరకు మున్సిపల్ సిబ్బందికి సహకారం అందిస్తే 'స్వచ్ఛ ఆంధ్ర' అనే కార్యక్రమం ద్వారా స్వచ్ఛ రాయదుర్గం సాకారం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని, ఇందుకు ప్రజల సహకారం అందించాలని కోరారు. చాలా చోట్ల వేకెంట్ ల్యాండ్ (ఖాళీ స్థలాలు)లో చెత్తకుప్పలు కనిపిస్తున్నాయని, ఖాళీ స్థలాలలో ఎక్కడ కూడా చెత్తకుప్పలు పెట్టుకోవడానికి వీల్లేదని, అలాచేస్తే వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకొని, వాళ్ళ మీద పెనాల్టీలు వేయడానికి కూడా చట్ట ప్రకారం అవకాశం ఉందన్నారు. ఖాళీ స్థలాల్లో చెత్త కుప్పలు కనిపిస్తే అలాంటి వారికి నోటీస్ లు పంపాలని మున్సిపల్ కమిషనర్‌కి ఆదేశం ఇవ్వడం జరిగిందన్నారు. ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవడం ఆ స్థలం యజమాని బాధ్యత అని, వారు ఆ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాల న్నారు. కమర్షియల్ షాపుల దగ్గర ఒక వేస్ట్ బిన్ ఖచ్చితం గా ఉండేలా చూడాలన్నారు. కమర్షియల్ వీధుల్లో అయితే రెగ్యులర్‌గా ఆ వేస్ట్ బిన్స్‌ని తొలగించేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకుంటారన్నారు. ఖాళీ స్థలాలను శుభ్రం చేసుకోవాలని, కమర్షియల్ షాపుల వారు చెత్త లేకుండా ఉండేలా చూసుకోవాలని వాళ్లకి తెలియజేసేలా ఐ.ఈ.సి క్యాంపెయిన్ చేపట్టడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఎవరైనా పాటించని పరిస్థితిలో ఖచ్చితంగా పీనల్ ప్రొవిజన్ చేయాల్సిన అవసరం ఉంటుందని, ఇందుకు అందరూ సహకరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, తహసీల్దార్ హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ సాధ్యం



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రించవచ్చు అని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య పేర్కొన్నారు. శనివారం లక్కిరెడ్డిపల్లి లోని మూడు రోడ్ల కూడలిలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా ఫైలేరియా డెంగి చికెన్ గున్యా మెదడువాపు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని వీటిని నియంత్రించాలంటే అందరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు ఇటీవల ప్రభుత్వం మలేరియా వ్యాధి నివారణ కోసం తీవ్ర జ్వరం చలి తలనొప్పి నీరసం వాంతులు వికారం కనుగొడ్లు పక్కకు తిరగడం శరీరంపై దద్దులు రక్తకణాలు సంఖ్య తగ్గిపోవడం కీళ్ల నొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాల్లో కనిపిస్తాయని ఈ వ్యాధి లక్షణాలు వచ్చిన వెంటనే ఆసుపత్రికి పెళ్లి చికిత్స చేయించాలన్నారు.అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి వారంలో డ్రై డే పాటించి నీటి నిల్వలను పై మూతలు ఉంచుకోవాలన్నారు. దోమతెరలు ఉపయోగించాలన్నారు. కిటికీలకు మెస్ కొట్టించాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఇంటిలో పచ్చివేపాకు పొగ వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు విజయభాస్కర్ వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు

# వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

-జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి వెటరన్ జర్నలిస్టుల వినతి

**చెన్నూరు-సూర్య వాస్తవం :** రాష్ట్రవ్యాప్తంగా 60 సంవత్సరాలు దాటిన వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ శ్రీ చెరుకూరి శ్రీధర్, కమలా పురం శాసనసభ్యులు శ్రీ పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి వెటరన్ జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. శనివారం చెన్నూరు మండలం బయనపల్లె (కొండపేట) గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-- స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలను వెటరన్ జర్నలిస్టులు నాన్యంపల్లి గోపాలకృష్ణ, చీర్ల చెన్నయ్య కలిసి సమస్యలను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 60 సంవత్సరాలు దాటిన సుమారు 900 మంది వెటరన్ జర్నలిస్టులు ఉండగా, వైఎస్సార్ కడప జిల్లాలో 22 మంది ఉన్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తున్న తరహాలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభు త్వం కట్టుబడి ఉందని, అందరికీ మేలు చేసే విధం గా ముఖ్యమంత్రి చొరవ తీసుకుంటున్నారని తెలిపారు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )

# ఫ్రీహోల్డ్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి!

- కూటమి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పై బడి అవుతున్న ఫ్రీహోల్డ్‌పై కానరాన్ని స్పందన
- లబోదిబోమంటున్న ఫ్రీ హటరీల్డ్ రైతులు, కొనుగోలుదారులు
- నేడు రేపో స్పష్టత రాకుంటే ఆత్మహత్యలే అంటున్న రైతులు, రియల్టర్‌లు





**రాయచోటి టౌన్ - సూర్య వాస్తవం :** కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఫ్రీహోల్డ్ భూములపై నిఘా పెట్టనే పెట్టింది. ప్రభుత్వం రైతులకు ఫ్రీ భూములకు రైతులు విక్రయించుకొని అదే విధంగా రైతుల నుంచి కొనుగోలు చేసిన కొనుగోలుదారులు రిజిస్టర్ చేసుకుంటూ వెంచర్లు వేసుకుంటూ విక్రయించుకుంటే సమయానికి కూటమి ప్రభుత్వం ఆపడంతో అటు రైతులు ఇటు కొనుగోలుదారులు తీవ్ర ఆవేదనకు గురి అయ్యారు. ప్రభుత్వం ఏర్పడి20 నెలలు పై బడి అవుతున్న ఫ్రీ హోల్డ్ పై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రభుత్వం నుండి స్పష్టత వస్తుందా రాదా అన్న సందిగ్ధంలో కొట్టుమిట్టా డుతున్నారు. ఇప్పటికే రైతుల నుండి కొనుగోలు చేసిన కొనుగోలు దారులు అగ్రిమెంట్లు టైం అయిపోతున్నప్పటికీ రైతులు తమకు అదనంగా సమయం ఇవ్వడం లేదని అంతేకాకుండా రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన భూమి కి డబ్బులు పూర్తి చెల్లిస్తేనే తప్ప తాము రాసి ఇవ్వమని ఇలా ఒకరినొకరు గొడవలు పడుతూ స్టేషన్లో చుట్టూ తిరుగుతూ పంచాయతీలు చేసుకుంటూ చివరకు చాలామంది కొనుగోలుదారులు కూడా ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి కూడా నెలకొందని పలువురు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఫ్రీ ఓల్డ్ భూములపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందంటే అటు రైతులు ఇటు కొనుగోలుదారులు ఇరువురు కూడా ఒక కొలిక్కి వచ్చి వ్యాపారాలు చేసుకునేందుకు సులువుగా ఉంటుందని పలువురు కోరుతున్నారు. ఇప్పటికే చాలామంది రియల్ ఎస్టేట్ దారులు రైతులకు మూడింట భాగం రెండింత భాగం, డబ్బులు చెల్లించి ఫ్రీహోల్డ్ ప్రభుత్వం నుంచి స్పష్టత రాగానే రిజిస్టర్ చేయించి ఇస్తామని చెప్పి చేయడంతో కొనుగోలుదారులు కూడా ఈరోజు రేపు ప్రభుత్వం నుంచి స్పష్టత వస్తుందని మిగతా నిధులు చెల్లించి తాము రిజిస్టర్ చేసుకుంటామంటూ ఒకరినొకరు వాదోపవాదులు చేసుకోవద్దు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి ఏది ఏమైనా కూటమి ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ భూములపై శ్రద్ధ వహించి ఒకటి రెండు రోజుల్లో పూర్తి స్పష్టత ఇచ్చినట్లయితే అటు రైతులను ఇటు కొనుగోలుదారులను ఆదుకున్న వారు అవుతారని లేనట్లయితే ఇబ్బందులకు గురవుతారని పలువురు తీవ్ర ఆవేదన కు చెందుతున్నారు.ప్రభుత్వం త్వరలో ఫ్రీ హటరీల్డ్ పై స్పష్టత ఇవ్వనట్లయితే తమకు విషం తాగి ఆత్మహత్య చేసుకోవాల్సిందే తప్ప మరో దారి లేదంటూ పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలోచించి ఫ్రీ హోల్డ్ భూములపై వెంటనే ఏదో ఒక నిర్ణయం తీసుకొని స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ఎంతైనా లేకపోలేదని పలువురు కోరుతున్నారు.

**ప్రభుత్వం వెంటనే స్పందించాలి...**

గత ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ పై స్పష్టత ఇస్తూ రైతులకు ఒక జీవో జారీ చేయడం వల్లే తాము ఫ్రీ హోల్డ్ భూములను కొనుగోలు చేశాము. అదేవిధంగా రైతులకు కూడా కొద్దిగా డబ్బులు చెల్లించాము ప్రస్తుత ప్రభుత్వం కనీసం సమస్యలేని పిహోల్డ్ భూముల్లో నైనా చర్య తీసుకొని వారి కైనా రిజిస్టర్లు చేసుకునేందుకు అవకాశం కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా లేకపోలేదు అలా స్పందించక పోయినట్లయితే తాము పెట్టిన పెట్టుబడి రైతులు తిరిగి ఇవ్వరు కాక తాము వడ్డీకి తెచ్చిన చోట అప్పుల పాలు కావాల్సింది ఆత్మహత్య కూడా తప్పదు.
వెంకటరమణ రైతు పొత్తుకూరు పల్లె రాయచోటి

**కూటమి ప్రభుత్వం రైతుల పరిస్థితి ఆలోచించాలి..**

ఫ్రీ ఓల్డ్ భూములపై కూటమి ప్రభావం వెంటనే తగిన స్పష్టత ఇచ్చి భూముల అమ్ముకున్న రైతుల యొక్క మనోభావాలు దెబ్బతీయకుండా స్పష్టత ఇచ్చినట్లయితే కాస్త ఊపిరి పీల్చుకున్న వారమవుతామని తమ భూములు విక్రయించినవి తిరిగి తమకు ఇవ్వకుండా కొనుగోలుదారులు మిగతా డబ్బులు తమకు ఇస్తారని దీంతో తమ ఇంటి జీవనోపాధితోపాటు విద్యార్థుల విద్యకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని తెలుపుతున్నాము కావున ప్రభుత్వం ఆలోచించి వెంటనే ఫ్రీ హోల్డ్ పై స్పష్టత ఇవ్వాలి లేనట్లయితే తాము కూడా కొనుగోలుదారులకు తిరిగి డబ్బులు కట్టాల్సిన పరిస్థితి నెలకొంటుందేమో దీంతో తాము కూడా ఆత్మహత్యలు చేసుకోవాలేమో!

# ప్రతి పౌరుడు పారిశుధ్య కార్మికుడిగా మారాలి....

- పారిశుద్ధ కార్మికుడిగా మారిన ఎమ్మెల్యే..
- ప్రతి పౌరుడు పరిసరాల ప్రాంతాల్లో శుభ్రం ఉంచుకోవాలి...
- పట్టణంలో పేరుకుపోయిన లక్ష టన్నుల చెత్తను తొలగిస్తున్నాం...
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను ప్రతి పౌరుడు పాటించాలి
- ఎమ్మెల్యే కాలవ పిలుపు





**రాయదుర్గం -సూర్య వాస్తవం:** రాయదుర్గం పట్టణాన్ని స్వచ్ఛతకు ప్రతిరూపంగా తీర్చిదిద్దాలంటే ప్రతి పౌరుడు పారిశుధ్య కార్మికుడిగా బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం పట్టణంలో శనివారం నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణాంధ్ర" కార్యక్రమాన్ని పాత మున్సిపాలిటీ వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ రోజును ప్రత్యేక పారిశుధ్య దినంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాయదుర్గం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 400 మంది పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని చెప్పారు. అయితే కొంతమంది పారిశుధ్య కార్మికులు మాత్రమే పని చేస్తే సరిపోదని, ప్రతి ఒక్కరూ తమ ఒంటిని, ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటారో అదే విధంగా తమ పరిసరాలు, వీధులు, కాలనీలను కూడా పరిశుభ్రంగా ఉంచేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు పారిశుధ్య కార్మికుడిగా బాధ్యత తీసుకున్నప్పుడే అందమైన, స్వచ్ఛమైన రాయదుర్గం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత రాయదుర్గం లక్ష్యంగా మున్సిపాలిటీ నిరంతరాయంగా పని చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన లక్ష టన్నుల చెత్తలో ఇప్పటికే 30 వేల టన్నులు తొలగించామని, మిగిలిన 70 వేల టన్నుల చెత్తను కూడా నెలన్నర రోజుల్లో పూర్తిగా శుభ్రం చేసేందుకు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని వివరించారు. పారిశుధ్య కార్యక్రమాల కోసం దాదాపు రూ.57 లక్షలు వెచ్చించామని, ఇందులో భాగంగా చెత్త సేకరణ బండ్ల సంఖ్య పెంచడం, కొత్తగా రెండు ట్రాక్టర్లు కొనుగోలు చేయడం, పారిశుధ్య కార్మికులకు అవసరమైన పనిముట్లు అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాయదుర్గం ప్రాంతంపై ఉన్న ప్రత్యేక అభిమానంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు అవుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఇతర పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా రాయదుర్గాన్ని అందమైన, సుందరమైన, స్వచ్ఛమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టశీకశాల హనుమంతు, మాజీ కౌన్సిలర్లు గాజుల వేకటేశులు, కడ్డిపూడి మహబూబ్ బాషా,బండి భారతి, కురుబ ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, వై వెంకటేశులు, బుదురు తిప్పేస్వమి, భలే శంకర్, కొండాపురం శ్రీనివాసులు,జమీల్ ఖాన్, బంగి శంకర్,ఇనాయత్,అగ్రహారం కిరణ్,హెచ్.ఆనంద్, డబ్బిడి శివ,పైతోట రామంజి తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడులో మహిళలకు కీలక పదవులు

- మహిళలపై అరాచకాలపై పోరాటానికి డా. మంచా నాగ మల్లేశ్వరి పిలుపు



**బేస్తవారిపేట - సూర్య వాస్తవం :** మాల మహానాడు జి. చెన్నయ్య వర్గం ఆధ్వర్యంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగ మల్లేశ్వరి సమక్షంలో మార్కాపురం జిల్లా బేస్తవారిపేట మండలం లో పలు పదవుల నియామక కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచబడింది. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట టౌన్ అధ్యక్షురాలిగా సత్తెనపల్లి స్వప్న, వైస్ ప్రెసిడెంట్‌గా దార్ల జ్యోతి, సెక్రటరీగా కల్వకురి సావిత్రి పదవులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు మంచా సాయి, కడప జిల్లా అధ్యక్షుడు జేష్టాది భాస్కర్, కడప జిల్లా ఉపాధ్యక్షుడు అహరోను తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగ మల్లేశ్వరి, సమాజంలో మహిళలపై జరు గుతున్న అన్యాయాలు, వేధిం పులు, అరాచకాలపై మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. మ హిళలు చట్టాలపై అవగాహన పెంపొ ందించు కోవడం, ఐక్యతతో సమస్యలను ఎదుర్కోవడం, తమ హక్కుల కోసం నిరంతరం కృషి చేయడం అవసరమని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహిళా నాయకులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు

## పులివెందుల మున్సిపల్ విభాగ అధ్యక్షుడిగా కొంగనపల్లి రవికుమార్

- అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపిన రవికుమార్



**పులివెందుల -సూర్య వాస్తవం :** వైకాపా నాయకుడు కొంగనపల్లి రవికుమార్ ని మున్సిపల్ విభాగ అధ్యక్షుడి గా నియామకం కాబడ్డారు. శనివారం వైకాపా అధినాయకత్వం విడుదల చేసినటువంటి జాబితాలో కొంగన పల్లి రవికుమార్ మున్సిపల్ విభాగ అధ్యక్షుడిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లా డుతూ నాపై ఉన్న నమ్మకంతో అధిష్టానం అప్పుచెప్పిన బాధ్యతలను తన శక్తి మేర నిర్వహిస్తానని, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన అధినాయకుడు జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డికి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి, మున్సిపల్ మాజీ కమిషనర్ వరప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ రహదారికి అడ్డం ఉన్న ఇల్లులు దుకాణాలను త్వరలో తొలగిస్తాం

- తహశీల్దార్ క్రాంతి కుమార్

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** వేంపల్లి రాయచోటి జాతీయ రహదారిలో స్థలాలు కోల్పోయిన వారు వెంటనే ఇల్లు ఖాళీ చేయాలని తాసిల్దార్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన తాసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అంచనాల ప్రకారము చందాల్సిన పరిహారం ప్రభుత్వం చెల్లించిందని ఇక ఏవైనా కోర్టులో పెండింగ్ ఉన్న వాటిని కోర్టు తెలుస్తుందని రోడ్డుకు దుకాణాలు అడ్డుగా ఉన్నవారు వెంటనే తొలగించాలని చివరగా ఆదేశిస్తున్నామన్నారు. అలా తీయని వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారము తొలగిస్తామన్నారు.ఈ విషయంపై లక్కిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు గమనించాలన్నారు. వెంటనే రోడ్డుకి అడ్డం ఉన్న దుకాణాలు,గృహాలు తొలగించాలన్నారు.

## 21 రోజుల పాటు ఉచిత యోగ



**పామిడి- సూర్య వాస్తవం:** స్థానిక పామిడి పట్టణంలోని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఈనెల 20వ తేదీ నుండి రేపు నెల 11 వరకు, 21 రోజులపాటు, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగ ధ్యానం ప్రాణయామంపై శిక్షణా తరగతులను నిర్వహిస్తామని, యోగ శిక్షణ తరగతుల నిర్వాహకురాలు టి.సంధ్య శనివారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతుల కోసం తీసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. పామిడి పరిసర ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనివల్ల శరీర దారుఢ్యం ఆరోగ్యం శ్వాస నిశ్వాసలు రక్త ప్రసరణ మేధాశక్తి తదితర ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. సమాచారం కోసం,8096009229 ను సంప్రదించవచ్చు అన్నారు.

## మున్సిపల్ మహిళా అధ్యక్షురాలిగా శశికళ

- ఉపాధ్యక్షురాలిగా సలీమా నియామకం



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపల్ మహిళా అధ్యక్షురాలిగా వైకాపా నాయకులు శశికళ, ఉపాధ్యక్షురాలుగా గగ్గుటూరు సలీమా నియామకం కాబడ్డారు. పులివెందులలో రానున్న మున్సిపల్ ఎన్నికల లక్ష్యంగా వైకాపా ఆలోచనలో భాగంగా మహిళలకి ప్రాధాన్యతనిస్తూ పులివెందుల మున్సిపల్ మహి ళా అధ్యక్షురాలిగా శశికళని ఉపాధ్యక్షురాలుగా గగ్గుటూరు సలీమాని నియమించినట్లు అధిష్టాన వర్గాలు సమాచారం అందించాయి. పార్టీని బలోపేతం చేసే ఆలోచనలో భాగంగా పులివెందుల మున్సిపల్ బాధ్యతలను తమకు అప్పజెప్పడం పట్ల సలీమా మరియు శశికళలు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి ఎంపీ అవినాష్ రెడ్డికి మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పులివెందుల మున్సిపల్ బాధ్యతలను మహిళలకు అందించడం పట్ల శశికళ, సలీమాలకి పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా జేసీ అస్మిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పెద్దవడుగూరు- సూర్య వాస్తవం :** తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దవడుగూరు మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. టీడీపి యువ నాయకుడు చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు ప్రోత్సాహం ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, టీడీపి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అస్మిత్ రెడ్డి జన్మదిన సంబరాలను జరుపుకున్నారు. విద్యార్థుల్లో మరింత ప్రతిభను వెలికితీసేందుకు, వారిని ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించేందుకు ఈ నగదు బహుమతుల పంపిణీ కార్యక్రమం తోడ్పడుతుందని నాయకులు పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికే రక్షణ లేదు..

- సామాన్య ప్రజలకు కూటమి ప్రభుత్వంలో రక్షణ ఎక్కడ?
- అరాచకాలను అడ్డుకుంటే విమర్శలు గుప్పిస్తారా...
- రైతుల పొట్ట కొట్టడం కూటమి ప్రభుత్వం నాయకులు మానుకోవాలి...
- కూటమి ప్రభుత్వంలో అధికారులు ఎవరికి పని చేస్తున్నారని...
- అన్నదాతలకు న్యాయం చేయకపోతే పోరాటం చేస్తాం:
కాంగ్రెస్ ఇన్‌చార్జ్.. ప్రతాపరెడ్డి



**రాయదుర్గం– సూర్య వాస్తవం :** అన్నదాతలతో విచ్చలవిడిగా జకాతి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తులపై చర్యల చేపట్టకుండా రైతులకు అండగా నిలబడే రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులపై చిందులు వేయడం ఎంతవరకు సమంజసం అని రాయదుర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ గౌని ప్రతాపరెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో కూటమి నేతలకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు ఎలా రక్షణ ఉంటుందని ఆయన మండిపడ్డారు. అధికారులు కూటమి ప్రభుత్వంలో పని చేయకుండా కార్యకర్తల పని చేస్తున్నారని గౌని ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యపక్షమైన భారతీయ జనతా పార్టీ ( దీజీూ ) నాయకులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి గారికే రక్షణ కరువైందంటే సామాన్యుడి సంగతేంటి? జకాతి వసూలు చేసే సిబ్బంది తాము నిబంధనలకు విరుద్ధంగా చాలా ఎక్కువగా అమౌంట్ తీసుకుంటున్నామని వీడియో విడుదల చేసిన తర్వాత కూడా వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం అంటే దాన్ని ప్రజలు ఏ విధంగా స్వీకరించాలి? రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న అన్నదాతల సమస్యలను తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే పైనే తప్పుడు కేసులు బనాయిస్తామని హెచ్చరించడం, బెదిరించడం విడ్డూరంగా ఉంది, ఇలాగైతే సామాన్యుడు తెలుగుదేశం నేతలు చేసే అవినీతిపైనా, అక్రమాల పైన , అక్రమార్జనాల పైన, అసాంఘిక కార్యకలాపాల పైన ఎలా స్పందిస్తాడు? ఫలానా మనుషులు తప్పు చేస్తున్నారని డయల్ 100 కు ఫోన్ చేసిన వ్యక్తి పైనే తప్పు చేసిన వ్యక్తులు పోలీస్ కంప్లైంట్ ఇవ్వడమేంటి ప్రశ్నించిన వారిపైన చర్యలు తీసుకుంటామని బీరాలు పోవడమేంటి ఎటుపోతోంది ప్రజాస్వామ్యం? కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పక్ష నేతగా ఉన్న కాపు రామచంద్రారెడ్డి ఆలస్యంగా నైనా అన్నదాతల సమస్యలపై స్పందించినందుకు రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులుగా అభినందనలు తెలుపుకుంటున్నాను. కుదిరితే ఈ కూటమి ప్రభుత్వం నుంచి బయటకు వచ్చి మాలాగా ప్రజా శ్రేయస్సు కోసం రాయదుర్గం నియోజకవర్గం అన్నదాతల పరిరక్షణ కోసం ప్రతిపక్షంలో ఉండి పోరాటం చేద్దాం రండి అని రాయదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ నేతలను, బిజెపి పార్టీ నేతలను నేను ఆహ్వానిస్తున్నాను.ఎండనక, వాననక , ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవాలంటే అన్నదాతలు పడిగాపులు కాయాల్సిందేనా??

గతంలో నేను శాంతినగర్‌లో జరిగే ఆ రైతు బజార్‌కు మరియు వారం వారం జరిగే సంతకు వెళ్లి సందర్శించాను అప్పుడే అక్కడ శౌచాలయాలు ( మరుగుదొడ్లు) అవసరమని కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, అందుకు స్పందించి మున్సిపల్ కమిషనర్ గారు కూడా అక్కడ మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని చెప్పి మీడియా ముఖంగా తెలపడం జరిగినది ఇప్పటిదాకా ఆ ఊసే లేదు, ఈ ఉదాహరణ చెప్తుంది ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు రాయదుర్గం నియోజకవర్గం అధికారులు అన్నదాత సంక్షేమంపై ఏమాత్రం దృష్టి పెడుతున్నారు చెప్పకనే చెబుతున్నారు.

గతంలో కాల్వ శ్రీనివాసులు శాసనసభ్యులుగా ఉన్నప్పటి నుంచి మరియు ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కూడా జకాతి కృష్ణ అనే ఒక వ్యక్తి రాయదుర్గం మున్సిపాలిటీ నుండి జకాతి వసూలు చేసే గుత్తేదారుగా ఉన్నారు, అప్పట్లో ఆయన తప్పు చేశారు కనుక ఇప్పుడు మేము కూడా తప్పు చేస్తాము, ఇప్పుడు మేము కూడా రిసిప్ట ఇవ్వము, ఇప్పుడు మేము కూడా అధికంగా అన్నదాతల పైన భారం మోపుతూ గజట్లో ఉన్న దానికన్నా మూడింతలు, నాలుగింతలు మేము వసూలు చేస్తామని వీడియో పెట్టి చెప్పడం విడ్డూరంగా ఉంది, అలాంటి వారి పైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి జకాతి వసూల్ కి ఇచ్చిన గుత్తేదారు లైసెన్స్ ని వెంటనే రద్దుచేసి మళ్ళీ బహిరంగ వేలం వేసి జవాబుదారీతనంగా మసులుకుంటూ అన్నదాతలను గౌరవిస్తూ గజట్ ప్రకారమే జకాతి వసూలు చేసే వారిని గుత్తేదారులుగా నియమించాలని రాయదుర్గం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. కలహాల కాపురంలో ఎలాగైతే చిన్నపిల్లలు బలవుతారో, అదేవిధంగా కలహాల కూటమి సర్కారులో కూడా ఉన్న వర్గ పోరు, విబేధాలు, వైశమ్యాలు, అధికారం కోసం అర్రులు చాచే తత్వం వల్ల నష్టపోతున్నది రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు అన్నదాతలు.

ప్రస్తుతం రాయదుర్గం పట్టణంలో జకాతి వసూలు చేస్తున్న వారు విడుదల చేసిన వీడియోను చూస్తే అవినీతి అనేది సాధారణమైన విషయమని, గతంలో అవినీతి జరిగినప్పుడు మేము ఎవరూ ప్రశ్నించలేదు కాబట్టి ఇప్పుడు మేము అవినీతి చేస్తే మీరు ఎందుకు ప్రశ్నిస్తున్నారు అన్న హాస్యాస్పదమైన ప్రశ్నలు మాజీ ఎమ్మెల్యే ముడుపులు తీసుకున్నారా అని ప్రశ్నిస్తున్న వారు మరి ప్రస్తుత ఎమ్మెల్యే కూడా మీరు ముడుపులు అందిస్తు న్నారా అని రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు.

అనే విషయం నా చెవిన వేశారు. ప్రస్తుతం అన్నదాతల వద్ద బలవంతంగా అధికంగా జకాజీ వసూలు చేస్తున్న వారిపైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తాధికారులకు ఈ విషయంపై ఫిర్యాదు చేయాల్సి వస్తుంది అని నేను హెచ్చరిస్తున్నాను. దీన్ని అర్థం చేసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కలహాల కూటమి ప్రభుత్వ నాయకులకు బుద్ధి చెప్పే విధంగా ఓటర్లు తీర్పునిస్తారని ఆశిస్తున్నానని రాయదుర్గం ఇన్చార్జ్ ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పచ్చదనంతోనే ఆహ్లాదకరమైన వాతావరణం

- ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలి- మన ఆరోగ్యాలు కాపాడుకోవాలి
- పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం గర్వకారణం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి




**చెన్నూరు– సూర్య వాస్తవం :** పచ్చదనం పరిశుభ్రత తోనే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తద్వారా ఎటువంటి అనారోగ్యాలు దరిచేరని ప్లాస్టిక్ వాడకం మానుకొని స్వచ్ఛ ప్రగతికి పాటుపడాలని మండల ప్రజలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. మండలంలోని బయనపల్లెలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన ఆయన గ్రామ సేవక్ ( గ్రీన్ అంబాసిడర్) విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛ సేవక్ లు (పారిశుద్ధ్య కార్మికులు) చేసే పని ఎంతో గౌరవమైన దని,వారు చేసే పనికి ప్రజలు సహకరించాలని, వారిని గౌరవిస్తూ గ్రామ సేవక్(గ్రీన్ అంబాసిడర్) విగ్రహం ను ఏర్పాటు చేయడం అభినందనీయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్ విగ్రహం ఏర్పాటు చేయడంపై పంచాయతీ కార్యదర్శి రాజేష్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ అభినందించారు. అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను పూర్తి పచ్చదనంతో ఆహ్లాద కర వాతావరణంలో నిర్వహిస్తున్న గ్రామ సేవక్ హనుమంత్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేకంగా అభినందించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా, భాగ్య స్వామిగ మెలగాలని తెలిపారు. స్వచ్ఛత కేవలం అధికారుల బాధ్యతే కాదని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని మన పరిసరాల శుభ్రత కోసం, మన కుటుంబాల ఆరోగ్య క్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగ స్వాములు కావాలని ఆయన మండల ప్రజలకు తెలియజేశారు. ప్లాస్టిక్ నిషేధం స్వర్ణాంధ్రప్రగతి కి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని అప్పుడే గ్రామ అభివృద్ధికి సాధ్యపడుతుందని ఆయన తెలిపారు. కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, పారిశుద్ధ్యంపై ప్రజల్లో నిరంతర ప్రక్రియగా మారి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసే విధంగా, అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. గ్రీన్ అంబాసిడర్ లు తమ శక్తి వంచన లేకుండా రోడ్లపై పేరుకుపోయిన చెత్తా,చెదారం ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడమే కాకుండా, గ్రామాలను పరిశు భ్రంగా ఉంచేందుకు తమ వంతు బాధ్యతాయుతంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రజలు కూడా వారికి సహకరించి తమ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుండి వచ్చే తడి చెత్త పొడి చెత్తను విడివిడిగా సేకరించి వాటిని సాంకేతిక పద్ధతులలో వర్మి కంపోస్టు ద్వారా మార్చి వ్యవసాయానికి ఉపయోగపడేలా రీసైక్లింగ్ చేపట్టి చెత్త నుండి సంపద సృష్టించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతున్నదని తద్వారా రైతులకు ఇది ఎరువుగా ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పని చేస్తున్న స్వచ్ఛ సేవక్ లకు ప్రోత్సాహకంగా రూ.10 వేల రూపాయలు నగదు ప్రోత్సాహకంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సుబ్రహ్మణ్యం, డిపిఓ వెంకటసుబ్బయ్య, ఆర్డీవో చిన్నయ్య, జి ఎస్ డబ్ల్యూ ఎస్ డి డి ఓ మైథిలి, తహసిల్దార్ విజయ్ కుమారి, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, ఎంఈఓ గంగిరెడ్డి, ట్రాన్స్కో ఎఇ రామలింగారెడ్డి, మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా మధుసూదన్ నియామకం



**మడకశిర– సూర్య వాస్తవం :** మడకశిర పట్టణానికి చెందిన ప్రముఖ వైకాపా నాయకుడు మధుసూదన్ కు పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలను అప్పగించింది. వైకాపా సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా ఆయనను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. తన నియామకం పట్ల మధుసూదన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, మడకశిర వైకాపా ఇన్‌చార్జ్ లక్కప్ప కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శిగా మధుసూదన్ నియామకం పట్ల స్థానిక వైకాపా శ్రేణులు, సోషల్ మీడియా యాక్టివిస్టులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆయన సారథ్యంలో రాబోయే రోజుల్లో పార్టీ సోషల్ మీడియా విభాగానికి మరింత ఊపు రానుందని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లలో పార్టీ గళాన్ని బలంగా వినిపించేందుకు ఈ నియామకం ఎంతో దోహదపడుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# పేదల ఆకలి తీరుస్తున్న అన్న కాంటీన్



**ఉరవకొండ – సూర్య వాస్తవం :** కూటమి ప్రభుత్వం వచ్చాక నిరుపేదలు, కూలీల ఆకలి తీర్చడమే లక్ష్యంగా కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నారు. ప్రజల పాలిట ఇది నిజంగానే "అన్నపూర్ణ" పథకంగా మారింది. ఆర్థిక మంత్రి చేతుల మీదుగా స్థానిక తహసీల్దారు కార్యాలయం ఆవరణంలో నెల రోజుల క్రితం ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రారంభించారు. ఇక్కడికి కేవలం రోజువారీ కూలీలే కాకుండా, చిరుద్యోగులు, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు కూడా వచ్చి ఆకలి తీర్చుకుంటున్నారు. మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం అందించడంతో పాటు శుద్ధి చేసిన తాగునీటిని కూడా అందుబాటులో ఉంచారు. నిర్వా హకుల లెక్కల ప్రకారం ప్రతిరోజూ ఉదయం 500 మంది అల్పాహారం, మధ్యాహ్నం 400 మంది భోజనం చేస్తున్నారు. క్యాంటీన్ల నిర్వహణపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణను బట్టి, రాబోయే రోజుల్లో రాత్రి వేళల్లో కూడా భోజనం అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టుపక్కల ఇలాంటి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం వల్ల పనుల కోసం వచ్చే గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన భోజనం దొరుకుతుంది. ఇది నిజంగా అభినందించదగ్గ పరిణామం.

# గంగమాంబ జాతరకోసం 15 రైళ్లు నిలిపేందుకు రైల్వే అధికారులు గ్రీన్ సిగ్నల్

**కుప్పం – సూర్య వాస్తవం :** కుప్పంలో నెలకొన్న శ్రీ ప్రసన్నతిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా కుప్పం రైల్వే స్టేషన్లో ఎనిమిది రోజులపాటు 15 రైళ్లు నిలిపేందుకు రైల్వే అధికారులు అంగీకారం తెలిపారు.ఈ మేరకు రైల్వే అధికారుల ఆదేశాలు జారీ చేశారు. దక్షిణ భారతదేశ ముఖ్య కూడలి అయిన కుప్పంలో అత్యంత వైభవంగా శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారి జాతర జరగనుంది.దీన్ని పురస్కరించుకొని ఈనెల 15వ తేదీ నుండి 22వ తేదీ వరకు దాదాపు 8 రోజులపాటు కుప్పం రైల్వే స్టేషన్లో 15 ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలుపుదల చేయనున్నట్లు రైల్వే అధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారని సాయి మాతా సేవా ట్రస్ట్ అధినేత జగదీష్ బాబు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా రైళ్లు నిలిపేందుకు కృషిచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, దక్షిణ పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్ కి, కుప్పం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.రైళ్ళ నిలుపుదల కు ఉత్తర్వులు జారీ చేసిన పశ్చిమ రైల్వే డివిజన్ రైల్వే మేనేజర్ అశ్రోష్ కుమార్ సింగ్ కు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు డి. ప్రసాద్ రావుకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నంకు, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ కు, కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ కు కుప్పం ప్రజల తరఫున, తిరుపతి గంగమాంబ అమ్మవారి భక్తులు, సాయి మాతా సేవా ట్రస్టు తరఫున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అమ్మవారి భక్తాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# మహిళలకు అండగా శక్తి అప్

## - మహిళల భద్రతపై విస్తృత అవగాహన సదస్సులు



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు... స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు...ముఖ్యంగా గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాలు వంటి అంశాలపై పోలీసు అధికారులు వివరంగా అవగాహన కల్పించారు.అలాగే క్షేత్రస్థాయిలో మహిళల సమస్యల పరిష్కారం కోసం అమలు చేస్తున్న స్త్రీరక్ష పోర్టల్ సేవలు, శక్తి యాప్ ఌ టీమ్ సేవలు, మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు మరియు పోలీస్ స్టేషన్‌లో అందించే సేవల గురించి తెలియజేశారు. స్త్రీరక్ష పోర్టల్ ద్వారా ఇంటి నుంచే సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు.మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. కుటుంబ మరియు సామాజిక స్థాయిలో మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు.జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని... ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100/112 కు సమాచారం అందించాలని, తక్షణ సహాయం అందించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో అనంతపురం మహిళా విభాగం సీఐ వెంకటేశ్వరులు, అనంతపురం 2 టౌన్ సీఐ శ్రీకాంత్, అనంతపురం 4వ టౌన్ ఎస్ఐ ప్రసాద్, ఎస్ఐ గాయత్రి, ఎస్ఐ బాషా తదితర పోలీసు అధికారులు, మహిళలు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు

# వైకాపా నాయకులది రాజకీయ ఉగ్రవాదం

## - టిడిపి మండల అధ్యక్షుడు నందిగం ఉదయ్ కుమార్



**శాంతీపురం -సూర్య వాస్తవం :**

ప్రజల సొమ్మును కబ్జా చేసింది వైకాపా నాయకులు, ప్రభుత్వ భూములను ప్రజలకు పంచి పెడతాం దమ్ముంటే ప్రజాక్షేత్రంలోకి రండి అంటూ వైకాపా నాయకులకు మండల టిడిపి అధ్యక్షుడు నందిగం ఉదయ్ కుమార్ సవాలు విసిరారు. ప్రభుత్వ భూములను ప్రజల సొమ్మును నిలువునా దోచుకుని తిన్నది వైకాపా నాయకులు కాదా అని ప్రశ్నించారు.వారు ప్రజలకు మేలు చేసింది శూన్యమని ఉదయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకులు దమ్ముంటే ప్రజా క్షేత్రం లోకి రావాలనిఎవరు దోచుకున్నదో నిరూపిస్తామని ఆయన సవాల్ విసిరారు.వైకాపాది రాజకీయ ఉగ్రవాదమని అన్నారు. 2006 సంవత్సరంలోనే మఠం సమీపంలోని హెరిటేజ్ ఫుడ్ స్థలాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమిళనాడు వాళ్ళకి అమ్మేశారని ఆయన అన్నారు. దానిలో 1,50 సెంట్లు మాత్రమే ప్రభుత్వ భూమని అది ఇంతవరకు ఎవరికి అమ్మలేదని కొనుగోలు చేయలేదని దేవస్థానం భూమి అక్కడే ఉందని ఆయన తెలిపారు.

వైకాపా నేతలు మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, మాజీ అటవీ శాఖ డైరెక్టర్ కృష్ణమూర్తి, అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. లిక్కర్ సొమ్ములు దోచుకుని ఇంద్రభవనాలు నిర్మించుకున్నారని విమర్శించారు. గుండి శెట్టిపల్లి సమీపంలో ప్రభుత్వ భూమిని వైకాపా నాయకుడు విజయ్ కుమార్ ఆక్రమించుకున్నారన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ రాజేంద్ర మాట్లాడుతూ సంతూర్ సమీపంలో ని చెరువులో పక్కా గృహాలు తొలగించడానికి కారణం చెరువుని వెడల్పు చేసి నాలుగు చెరువులకి నీరు అందించడం కోసం అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో అక్కడ ఉన్న కొన్ని గృహాల వారికి అధికారుల నోటీసులు ఇచ్చి తొలగించడం జరిగిందన్నారు.అంతేగాని వాళ్ళ గృహాల్ని తొలగించి అన్యాయం చేయడం తమ ప్రభుత్వ దురుద్దేశం కాదన్నారు.తొలగించిన పక్కా గృహాల వారికి సంతూరు గ్రామంలో ఇళ్ళు ఉన్నాయని దాన్ని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.వైసిపి ప్రభుత్వం చేసిన అరాచకాల వల్ల 175 సీట్ల నుండి ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేశారని ఆ విషయాన్ని మండల వైకాపా నాయకులు గుర్తించుకోవాలని అన్నారు. మాజీ క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల పరిధిలోని బడుగు మాకులపల్లి వారపు సంత సమీపంలో విరూపాక్ష స్వామి దేవస్థానానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని మండల వైకాపా నాయకుడు మురళీమోహన్ రెడ్డి ఆక్రమించుకున్నారన్నారు.

సర్వే నెంబర్ 90/1లో 1.90 సెంట్లు అదేవిధంగా 90/2 లో 3.20 మూడు ఎకరా ల సెంట్ల భూమిని ఆక్రమించుకున్నారని, అసత్య ప్రచారాలు మానుకొని అభివృద్ధికి అడ్డుపడకుండా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. వేలాది మంది ప్రజలు సంతకు కొనుగోలు విక్రయాలు చేయడానికి వస్తుంటారని స్థలం లేక రోడ్డుపైనే దుకాణాలు పెట్టే పరిస్థితి ఉందని అదే ప్రభుత్వ స్థలంలో దుకాణాలు పెట్టుకోవడానికి అవకాశం ఉండేదని అలాంటి ప్రభుత్వ భూమిని వైకాపా నాయకులు ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుప్పం అడ్వైజరీ కమిటీ సభ్యురాలు సుగుణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే గతంలో అమరావతిని చిన్నా భిన్నం చేసిన వైకాపా నాయకులు ముఖ్యమంత్రి గురించి తప్పుగా మాట్లాడడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. మాజీ ఎంపిటిసి సి. వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమపై అక్రమ కేసులు బనాయించి నానా ఇబ్బందులు పెట్టారని అలాంటి కేసులు తాము పెట్టలేదని అభివృద్ధికై మేము పాటుపడుతున్నామని అన్నారు.తుమ్మిశి సోమేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించి నాలుగు ఎకరాలా 60 సెంట్ల భూమిని జడ్పిటిసి శ్రీనివాసులు వైస్ ఎంపీపీ పట్టాభి ఆక్రమించుకుని లేఔట్ వేసి అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకున్న ఘనత వైకాపా నాయకులకే దక్కిందని ఆయన తెలిపారు. సింగల్ విండో చైర్మన్ గోపాల్ మాట్లాడుతూ వైకాపా నాయకులు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు.

కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా చేస్తున్న అభివృద్ధి వారి కళ్ళకు కనపడలేదా అని ఆయన ప్రశ్నించారు.వైకాపా నేతలు రాజకీయ ఉగ్రవాదులుగా మారారని ఇప్పటికైనా మనుషులుగా మారాలని ఆయన ఎద్దేవా చేశారు.మాజీ టీడీపీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మణి మాట్లాడుతూ కడపల్లి పంచాయతీలో ప్రభుత్వ భూములు భారీగా ఆక్రమించు కున్నారని అందులో సర్వే నెంబర్ 191/1లో మూడు ఎకరాల 60 సెంట్ల భూమిని తిమ్మరాజు పల్లికి గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనేవ్యక్తి ఆక్రమించుకున్నారని అదేవిధంగా సర్వే నెంబర్ 91/2లో రెండు ఎకరాలు ఆక్రమించుకున్నారని ఆ పంచాయతీ నేత దొరస్వామి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు రాయల్ దాము, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, యూనిట్ ఇంచార్జ్ నారాయణస్వామి, మునిరెడ్డి, నడింపల్లి గోవిందరాజులు, కేదార్నాథ్, సింగిరి శ్రీనివాసులు అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల ఎదుట లొంగిపోయిన బండి సాయి భగీరథ్



**హైదరాబాద్ - సూర్య వాస్తవం :** పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని బండి సంజయ్ తెలిపారు.

# అగళిలో ప్లాస్టిక్ నిషేధంపై అధికారుల అవగాహన, హెచ్చరిక



**మడకశిర - సూర్య వాస్తవం :** మడకశిర నియోజకవర్గం అగళి పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వ అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యాపారస్తులు, స్థానికులను ఉద్దేశించి ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ నష్టాలపై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో హాజరైన ముఖ్య అధికారులు సుబ్బారావు తహసీల్దార్, గంగాధర్ ఎంపీడీఓ,పద్మ ఈఓఆర్డీ, రంగనాథ్ పంచాయతీ సెక్రటరీ?అధికారుల ముఖ్య సూచనలు ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి జరిగే తీవ్రమైన నష్టాలను అధికారులు వ్యాపారస్తులకు క్షుణ్ణంగా వివరించారు. ఇకపై పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్‌ను విక్రయించినా లేదా వాడినా చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు భారీగా జరిమానా విధిస్తామని తహసీల్దార్ సుబ్బారావు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు సహకరించి, ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు మరియు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని అధికారులు పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత. ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ సంచుల వాడకాన్ని ప్రోత్సహిద్దాం.

# ముగ్గురు క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల అరెస్ట్...!



**రాయదుర్గం - సూర్య వాస్తవం :** రాయదుర్గం రూరల్ సర్కిల్ పరిధిలోని ముగ్గురు క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల అరెస్ట్ చేసి రూ. 32,050 రూపాయలు నగదు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు...డి హీరేహాల్ మండలం కల్యం గ్రామంలో డి. హీరేహాల్ పోలీసులు దాడులుడి హీరేహాల్ మండలం కల్యం గ్రామంలో బెట్టింగ్ స్థావరంపై డి హీరేహాల్ పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురిని పట్టుకుని అరెస్ట్ చేశారు. వారి నుండి 32,050 నగదు స్వాధీనం చేసుకున్నారు.

యువతకు హెచ్చరిక -- బెట్టింగ్ ఉచ్చు ప్రమాదకరం

ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో యువత మొబైల్ ఫోన్ల ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ వైపు ఆకర్షితులవుతున్నారు. దీని వల్ల అప్పుల పాలవుతూ తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డి హీరేహాల్ ాx తెలిపారు. కొన్నిసార్లు ఈ సమస్యలు ప్రాణాపాయం దాకా తీసుకెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

తల్లిదండ్రులకు సూచనలు

పిల్లల మొబైల్ వినియోగంపై, ముఖ్యంగా ఆన్‌లైన్ పేమెంట్ యాప్‌లపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని సూచించారు.

ప్రజలకు విజ్ఞప్తి

బెట్టింగ్, డ్రగ్స్ వంటి వ్యసనాలకు యువత బానిసగా మారుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.